మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

అనుక్షణం
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 28 శనివారం | సెప్టెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 12
Navabhoomi daily fallows..




## 'హైడ్రా' భయంతో
# మహిళ ఆత్మహత్య

- కూకట్‌పల్లి యాదవ బస్తీలో గుర్రాంపల్లి బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్య
- మరొకరి ఆత్మహత్యాయత్నం..ఒంటిపై కిరోసిన్ పోసుకొని యువకుడు
- హైడ్రా ఎవరికి ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని హైడ్రా కమిషనర్ స్పష్టీకరణ
- హైడ్రా గురించి మీడియాలో గానీ, సామాజిక మాధ్యమాల్లోగానీ భయాలు పుట్టించవద్దన్న కమిషనర్ రంగనాథ్



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** కూకట్‌పల్లి యాదవ బస్తీలో గుర్రాంపల్లి బుచ్చమ్మ అనే మహిళ 'హైడ్రా' భయంతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గుర్రంపల్లి శివయ్య, బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు.
శివయ్య దంపతులు వారికి పెళ్లిళ్లు చేసి కట్నంగా తలో ఇల్లును రాసి ఇచ్చారు. అయితే జలాశయాల ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన ఇళ్లను హైడ్రా కూల్చివేస్తున్న విషయం తెలిసిందే. అయితే తమ బిడ్డలకు ఇచ్చిన ఇళ్లు కూల్చివేస్తారనే మనస్తాపంతో తల్లి బుచ్చమ్మ బలవన్మరణానికి పాల్పడినట్లు సమాచారం.
ఈ సంఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా ఎవరికి ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. బుచ్చమ్మ ఆత్మహత్యపై కూకట్‌పల్లి ఇన్స్‌పెక్టర్ మాట్లాడాను. శివయ్య దంపతుల కూతుర్లుకు రాసిచ్చిన ఇళ్లు కూకట్‌పల్లి చెరువుకు సమీపంలోనే ఉన్నప్పటికీ ఎఫ్‌టీఎల్ పరిధికి దూరంగా ఉన్నాయి. కూల్చివేతల్లో భాగంగా తమ ఇళ్లను కూలుస్తారనే భయంతో వారి కూతుర్లు బుచ్చమ్మను ప్రశ్నించారు. దీంతో మనస్తాపానికి గురైన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనతో హైడ్రాకు సంబంధం లేదు. హైడ్రా గురించి మీడియాలో గానీ, సామాజిక మాధ్యమాల్లోగానీ భయాలు పుట్టించవద్దని కోరుతున్నాను. రాష్ట్రంలో జరుగుతున్న కూల్చివేతలను హైడ్రాకు ఆపాదిస్తున్నారు. కూల్చివేతలకు సంబంధించి మూసీ పరిధిలో చేపట్టిన ఏ సర్వేలోనూ హైడ్రా భాగం కాలేదు. మూసి నదిలో శనివారం భారీగా ఇళ్లను కూల్చివేయబోతున్నట్లు నకిలీ వార్తలు విపరీతంగా ప్రచారం అవుతున్నాయి. కొన్ని సోషల్ మీడియా ఛానళ్లు ప్రత్యేక ఎజెండాతో హైడ్రాపై అవాస్తవ, నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయాన్ని మీడియా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. హైడ్రా కూల్చివేతల గురించి అనవసర భయాలు వద్దు. పేదలు, మధ్యతరగతి ప్రజలు కూల్చివేతల వల్ల ఇబ్బందులు పడవద్దని, దీనికి సంబంధించి ప్రభుత్వం కచ్చితమైన సూచనలు జారీ చేసింది" అని రంగనాథ్ పేర్కొన్నారు.


**విచారణకు హాజరు కావాలి.. హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం**

అమీన్‌పూర్ చెరువుకు సంబంధించిన కేసు విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ సోమవారం విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని ఇటీవల ఓ భవనాన్ని హైడ్రా సిబ్బంది

## వైజాగ్ స్టీల్ ప్లాంట్
# సెయిల్‌లో విలీనం

- కేంద్ర పరిశీలనలో విలీనం యోచన
- విశాఖ స్టీల్‌కు నిర్వహణ పరంగా నష్టాలు
- విశాఖ స్టీల్ విషయంలో శాశ్వత పరిష్కారం
- కేంద్రం అన్ని విధాలుగా ప్రయత్నాలు
- స్టీల్ భూములు ఎన్ఎండిసి అమ్మే యత్నం

2




**ఢిల్లీ-నవభూమిబ్యూరో:** ఆర్థికంగా నష్టాల్లో ఉన్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్ ప్లాంట్-ను మరో ప్రభుత్వరంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో విలీనం చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది.
ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేందుకు సెయిల్ విలీన అంశాన్ని ఒక ప్రత్యామ్నాయంగా కేంద్రం భావిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.
స్టీల్‌ప్లాంట్‌కు చెందిన భూములను ఎన్ఎండీసీకి విక్రయం, బ్యాంకు రుణాలు వంటి ప్రత్యామ్నాయ అంశాలనూ కేంద్రం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల వైజాగ్ స్టీల్ ప్లాంట్ అంశంపై స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కేంద్ర ఉన్నతాధికారులు ఈ మేరకు భేటీ అయ్యారు. "వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో శాశ్వత పరిష్కారం కోసం కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, సెయిల్‌ను విలీనం చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. ప్లాంట్‌కు రుణాలు అందించడం, పెల్లెట్ ప్లాంట్ కోసం NMDCకి 1,500-2,000 ఎకరాల భూమిని విక్రయించే యోచన కూడా ఉంది" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.
నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. మరోవైపు (

## జగన్‌ను తిరుమలకు
# వెళ్లొద్దని చెప్పలేదు

- తిరుమల అంశంపై జగన్ ఆరోపణలు ఖండించిన సీఎం చంద్రబాబు
- జగన్‌ను వెళ్లొద్దని నోటీసులు ఇస్తే.. మీడియాకు చూపించాలి
- అబద్ధాలు ప్రచారం చేస్తూ.. ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారని ఫైర్
- నాసిరకం పదార్థాలతో ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం ఆరోపణ

2



వరద బాధితులకు రిలయన్స్ భారీ విరాళం

**అమరావతి-నవభూమిబ్యూరో:** వైకాపా అధినేత జగన్‌ను తిరుమలకు వెళ్ల వద్దని ఎవరూ చెప్పలేదని, ర్యాలీలు, జనసమీకరణలు చేయొద్దని మాత్రమే చెప్పామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
తిరుమల అంశంపై జగన్ చేసిన ఆరోపణలు ఖండించారు. వెలగపూడిలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. నోటీసులు ఇచ్చారు, నిలుపుదల చేశారని ఆరోపిస్తున్నారు.. జగన్‌కు ఏమైనా పోలీసులు నోటీసులు ఇచ్చారా? అని ప్రశ్నించారు. జగన్‌ను వెళ్లొద్దని నోటీసులు ఇస్తే.. మీడియాకు చూపించాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు ప్రచారం చేస్తూ.. ప్రజలను

## పర్యాటక ప్రాంతాలు
# విద్యార్థులకు ఉచితం

- చారిత్రక, పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహనకు తెలంగాణ దర్శిని కార్యక్రమానికి సంబంధించి జీవో జారీ
- హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని సీఎం పిలుపు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.
చారిత్రక, పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన తెలంగాణ దర్శిని కార్యక్రమానికి సంబంధించి జీవోను జారీ చేసినట్టు సీఎం తెలిపారు.
హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని సీఎం కోరారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళ్తామన్నారు. మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, మూసీ పరివాహకంలోని చారిత్రక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దనున్నట్టు సీఎం తెలిపారు.

**ఉస్మానియా ఆసుపత్రి గోషామహల్‌కు తరలిస్తాం..**

గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం శాసనమండలి కొనసాగుతున్న జూబ్లీహాల్‌ను పరిరక్షించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన జూబ్లీహాల్‌ను

# చిన్నమ్మకు ఉద్వాసన?

- ఏపీ అధ్యక్షురాలి పదవికి రాష్ట్రనేతలు ఎసరు?
- పార్టీ బలపడాలంటే పురంధ్రీశ్వరని తప్పించాల్సిందే
- అధిష్టానానికి విన్నవించిన ఏపీ బీజేపీ నేతలు
- మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌కు బాధ్యతలు?

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ప్రస్తుత ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి పార్టీ అధిష్టానం ఉద్వాసన పలకనుందని టాక్ నడుస్తోంది. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో ఆమె తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నుంచి బీజేపీ తరఫున ఎంపీగా విజయం సాధించారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య పొత్తు కుదరడంలో పురందేశ్వరి సైతం కీలక పాత్ర పోషించారు. ఈ విషయాన్ని స్వయంగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఇటీవల ఎన్డీయే శాసనసభ్యుల సమావేశంలో వెల్లడించారు. పురందేశ్వరి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా లేకుంటే ఈ పొత్తు సాధ్యపడేది కాదన్నారు.
కాగా బీజేపీ ఎంపీగా గెలుపొందాక కేంద్రంలో తనకు మంత్రి పదవి ఖాయమని పురందేశ్వరి లెక్కలు వేసుకున్నారు. గతంలో యూపీయే ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో పురందేశ్వరి కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా తాను కేంద్ర మంత్రిని కావడం ఖాయమని భావించారు.
అయితే తానొకటి తలిస్తే.. అధిష్టానం ఒకటి తలచినట్టు బీజేపీ అధిష్టానం నర్సాపురం నుంచి తొలిసారి ఎంపీగా గెలిచిన శ్రీనివాస వర్మకు కేంద్ర మంత్రి పదవిని కట్టబెట్టింది. దీంతో ఆశ్చర్యపోవడం పురందేశ్వరి వంతైంది.
మరోవైపు పురందేశ్వరి బీజేపీని రాష్ట్రంలో బలపడనివ్వడం లేదని, టీడీపీకి అనుకూలంగా

# ఇది కుట్రే!

- నన్ను కొందరు కావాలని ఇరికించారు
- పోలీస్ కస్టడీలో కీలక విషయాలు జానీమాస్టర్ వెల్లడి
- బాధితురాలి ఆరోపణలు నిరాధారమైనవన్న జానీ
- ఆమెతో తానే ఇబ్బందులు పడ్డానన్న జానీ మాస్టర్
- దర్శకుడు సుకుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు విచారిస్తున్నారు. అతనిని పోలీసులు మూడోరోజు కస్టడీకి తీసుకున్నారు. రికార్డ్ చేసిన బాధితురాలి స్టేట్‌మెంట్‌ను అతని ముందు ఉంచి పోలీసులు విచారణ జరిపారు. విచారణలో జానీ మాస్టర్ షాకింగ్ విషయాలు చెప్పినట్లుగా వార్తలు వస్తున్నాయి. మీడియా కథనాల మేరకు.... ఆమె చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని విచారణలో జానీ మాస్టర్ తెలిపాడు. ఆమె మైనర్‌గా ఉన్న సమయంలో వేధింపులకు గురి చేసిన మాట అవాస్తవమని చెప్పాడు. 'ఢీ' షో ద్వారా పరిచయమైనట్లు చెప్పాడు. పెళ్లి చేసుకోవాలని తనను చాలాసార్లు అడిగిందని, తనను ఇబ్బందులకు గురి చేసిందని చెప్పాడు. బాధితురాలి తీరుతో తాను పడిన బాధలను దర్శకుడు సుకుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు పోలీసులకు చెప్పాడు. ఆమెను పిలిచి కూడా సుకుమార్ మాట్లాడినట్లు చెప్పాడు. తనపై కుట్ర జరిగిందని జానీ మాస్టర్ పోలీసులకు చెప్పాడు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ కేసులో ఇరికించినట్లు చెప్పాడు.

## నేడు హైదరాబాద్‌కు
# రాష్ట్రపతి ముర్ము

- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముర్ము
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఉదయం తొమ్మిది గంటల నుంచి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు
- బేగంపేట నుంచి బొల్లారం వరకు ట్రాఫిక్ మళ్లింపు:అడిషనల్ సీపీ



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు (సెప్టెంబరు 28) హైదరాబాద్ రానున్నారు. నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.
రాష్ట్రపతి రాక నేపథ్యంలో రేపు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఈ మేరకు అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ వెల్లడించారు.
శనివారం ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలీ, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు.
నిన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలన్నారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాల్స్‌ను పరిశీలించారు.

## జగన్ తిరుమల
# పర్యటన రద్దు



2

**అమరావతి-నవభూమి:** ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమల పర్యటన రద్దు అయింది. తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో ఆయన శ్రీవారిని దర్శించుకునేందుకు తిరుమల వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీంతో డిక్లరేషన్‌పై ఆయన సంతకం చేయాలన్న డిమాండ్ ఊపందుకుంది. ఈ క్రమంలో జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.

**జగన్ తిరుమల పర్యటన రద్దు.. అదే కారణమా?**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమల పర్యటన రద్దయింది. ఆయన ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల నూనెలు, కొవ్వులు కలిశాయనే ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.
దీనిపై విచారణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించింది. ఈ నేపథ్యంలో జగన్ తిరుమల పర్యటనకు రావాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 27 సాయంత్రం 4 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు తిరుమలకు చేరుకోవాల్సి ఉంది. రాత్రికి తిరుమలలోనే నిద్ర చేసి సెప్టెంబర్ 28న ఉదయం శ్రీవారిని దర్శించుకునేలా జగన్ ప్రోగ్రామ్ ఖరారైంది.
అయితే జగన్ తిరుమల దర్శనానికి ముందు ఆయన నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుమల దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## 2 వారాల రిమాండ్‌కు
# గనుల శాఖ మాజీ డైరెక్టర్



**అమరావతి-నవభూమి బ్యూరో:** గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకట రెడ్డికి అక్టోబర్ 10 వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. గురువారం రాత్రి ఆయన్ను ఏసీబీ అధికారులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు.
గనుల లీజుల్లో అక్రమాలు చేశారనే ఫిర్యాదుతో వెంకటరెడ్డిపై కేసు నమోదైంది. జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమ సంస్థలకు అనుచిత లబ్ధి కలిగించారనే ఆరోపణలున్నాయి. ఈ నెల 11న అతడిపై కేసు నమోదు చేసిన అధికారులు తాజాగా అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. దీంతో కోర్టు వెంకటరెడ్డికి రిమాండ్ విధించింది.

# మూసీ అక్రమ నిర్మాణాలపై మంత్రి పొన్నం ఏమన్నారంటే..



**హైదరాబాద్‌-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మూసీ ప్రజలకు 10వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించారని గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణసెక్రటేరియట్ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ... అధికారంలో ఉంటే ఒకలా.. అధికారం కోల్పోతే మరోలా తాము మాట్లాడమని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు.మూసీ రివర్ బెడ్ నివాసాల సర్వే జరుగుతుందని.. అక్రమ కట్టడాలు అయినా.. ఇళ్లను కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు రింగ్ రోడ్డును రూ. 7వేల కోట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం అమ్ముకుంది అని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి నీళ్లు ఒక్క టీఎంసీ అయినా తెచ్చారా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు.2014 వరకు 25 %బ్బూ%లు ఉన్నాయన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణకు చేసింది ఏంటంటే శూన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎలాంటి ఆటంకం కలిగించలేదని అన్నారు. గతంలో హైదరాబాద్‌లో భారీ వర్షాలు వస్తే రూ. 10వేలు బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే పంచి చేతులు దులుపుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.



## జీహెచ్‌ఎంసీ మరో సంచలన నిర్ణయం..



**హైదరాబాద్‌-నవభూమి:** జీహెచ్‌ఎంసీ కమిషనర్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా చేసేందుకు చర్యలు చేపట్టిన కమిషనర్.. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. బల్దియా పరిధిలో వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్‌పై నిషేధం విధించారు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై వాల్ పోస్టర్లు అంటించడం, వాల్ రైటింగ్ చేయడాన్ని నిషేధిస్తూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా ఉంచే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమ్రపాలి ప్రకటించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వాల్ పోస్టర్స్ అంటించడం, వాల్ రైటింగ్ లాంటివి చేస్తే భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేశారు.

కఠిన నిర్ణయాలు..హైదరాబాద్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చడమే కాకుండా.. వరదలు, ముంపు సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే హైడ్రా పేరుతో నగరం పరిధిలోని చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తుండగా.. ఇప్పుడు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఇళ్లను తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నిర్మించిన ఇళ్లకు నోటీసులు జారీ చేస్తున్నారు.

**వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు..**

మూసీ పరివాహక నిర్వాసితులకు రూ. 15 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు సిద్ధంగా ఉన్నాయని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ దాన కిషోర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 14 ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. పిల్లగుడిసెల నుండి బాచుపల్లి వరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ బాధ్యతలను నలుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల అప్పగించారు. రెవెన్యూ శాఖ, అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని దాన కిషోర్ తెలిపారు.

## ఉపముఖ్యమంత్రి ఇంట్లో భారీ చోరీ.. దోచుకుంది వారేనట..



**హైదరాబాద్‌-నవభూమి:** తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. ప్రభుత్వంలో టాప్ 2 ప్లేస్‌లో ఉన్న భట్టి ఇంట్లోనే దొంగలు పడటం ఇప్పుడు సంచలనంగా మారింది. ఆయన ఇంట్లోంచి భారీగా నగదు, బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరిగింది. ఈ దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఖాకీలు. నిందితుల ఆచూకీ కోసం గాలించగా.. వారంతా పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించారు. నిందితులను ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో అరెస్ట్ చేశారు బెంగాల్ పోలీసులు. నిందితులు బీహార్‌కు చెందిన రోషన్ కుమార్ మండల్, ఉదయ్ కుమార్ ఠాకూర్‌గా గుర్తించారు. వీరి వద్ద నుంచి రూ. 2.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. బెంగాల్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంతో.. వారిని అదుపులోకి తీసుకునేందుకు బెంగాల్‌కు వెళ్లారు బంజారాహిల్స్.

**మోహన్‌బాబు ఇంట్లోనూ చోరీ..**

ఇటీవల టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఇంట్లోనూ చోరీ జరిగింది. ఇంట్లో పని చేసే వ్యక్తే ఈ చోరీకి పాల్పడ్డాడు. ఏకంగా రూ. 10 లక్షలు ఎత్తుకెళ్లాడు. మోహన్ బాబు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ దొంగను పట్టుకున్నారు. తిరుపతిలో నిందితుడిని గుర్తించిన పోలీసులు.. అతను దోచుకున్న సొమ్మును రికవరీ చేశారు. ఇప్పుడు భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ జరగడం సంచలనంగా మారింది. నమ్మేదెలా..?..నమ్మి తీసుకొచ్చి.. ఇంట్లో పని కల్పించి.. ఆశ్రయమిస్తే కొందరు కేటుగాళ్లు ఇలా విశ్వాస ఘాతుకానికి పాల్పడుతున్నారు. అన్నం పెట్టిన ఇంటికే కన్నం పెడుతున్నారు. దీంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖుల ఇళ్లలోనే ఇలా జరిగితే.. సామాన్యుల ఇళ్ల పరిస్థితి ఏంటోనని ఆందోళన చెందుతున్నారు. కొత్త వారిని పనిలో పెట్టుకోవాలంటేనే జంకుతున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. పని పేరుతో ఇళ్లలో చేరిపోయి.. దోపిడీలకు పాల్పడిన ఘటనలు నగరంలో చాలా వెలుగుచూశాయి.

# తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం



**హైదరాబాద్‌-నవభూమి:** వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధి కి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళాన్ని అందజేసింది. రూ.20 కోట్ల చెక్కును సీఎంఆర్ఎఫ్‌కు అందజేశారు. శుక్రవారం ఉదయం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి ఎం ఎస్ ప్రసాద్, బోర్డు సభ్యులతో పాటు తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రిలయన్స్ గ్రూప్ మెంటార్ పి వి ఎల్ మాధవరావులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిసి ఆయనకు రూ.20 కోట్ల చెక్కును అందజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వరద సంభవించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఖమ్మం జిల్లా పూర్తిగా నీట మునిగింది. అనేక మంది ఇళ్లను కోల్పోయారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు చిరంజీవి, బాలకృష్ణ, ఎన్టీఆర్, మహేశ్ బాబు, సాయిధరమ్‌తేజ్, విశ్వక్‌సేన్ సహా పలువురు విరాళాలు అందించారు.

పి ఎం ఎస్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ – బోర్డు సభ్యులు, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు

పి వి ఎల్ మాధవరావు, తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు మెంటార్– రిలయన్స్ గ్రూప్

# హర్షసాయి కేసులో ట్విస్ట్.. మరో కేసు..



**హైదరాబాద్‌-నవభూమి:** ప్రముఖ యూట్యూబర్ హర్షసాయి.. ఎంతో మందికి కట్టలు కట్టలు డబ్బులు పంచుతూ పేదలకు అండగా నిలుస్తూ వచ్చాడు. ఎక్కడ పేదరికం కనిపిస్తే అక్కడకు వెళ్లి వారికి అంతో ఇంతో ఆర్థిక సహాయం అందించాడు. మరికొందరికి ఉపాధిని సమకూర్చాడు. చాలా మంది నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపినట్లుగా మనం వీడియోలు చూస్తుంటాం. వామ్మో.. ఆయన అంత పెద్ద మొత్తంలో ఎలా సాయం చేయగలుగుతున్నాడని చాలా మందిలోనూ అనుమానాలు ఉండేవి. అయితే.. అదంతా తెరముందు అనుకుంటే తెరవెనుక హర్షసాయి బాగోతాలు ఎన్నో ఉన్నాయని ఓ మహిళ ఆరోపిస్తోంది. యూట్యూబ్, సేవా ముసుగులో తనను లైంగికంగా వేధించినట్లుగా ఇప్పటికే ఓటీటీ బిగ్‌బాస్ ఫేమ్ హర్షసాయిపై కేసు పెట్టింది. తనపై లైంగిక దాడిచేసినట్లుగా ఆ యువతి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదుతో పోలీసుల పలు ఆధారాలు సేకరించారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆ యువతిని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ ఉదంతం కాస్త ఎప్పుడైతే తెరపైకి వచ్చిందో.. అప్పటి నుంచి హర్షసాయి కనిపించకుండా పోయాడు. దీంతో పోలీసులు అతని కోసం నాలుగు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు. అతని పేరెంట్స్ కూడా పరారీలోనే ఉన్నారని సమాచారం. ఇదే చివరి మ్యాచ్ ఒక్క ఫిర్యాదు మేరకే హర్షసాయిని అరెస్టు చేద్దామనుకుంటున్న పోలీసులకు వన్ బై వన్ షాకింగ్ న్యూసులు ఎదురుపడుతున్నాయి. హర్షసాయిపై మరో కేసు నమోదైంది. ఇంతకు ముందు కేసు పెట్టిన యువతే మరో ఫిర్యాదు పోలీసులకు అందించింది. తాను ఫిర్యాదు చేసినప్పటి నుంచి హర్షసాయి తనని టార్చర్ చేస్తున్నాడని, మెయిల్స్ ద్వారా మానసికంగా వేధిస్తున్నాడని ఈ రోజు మళ్లీ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కంప్లయింట్ కాపీకి ఆధారాలను జతపరిచింది. ఫిర్యాదును బట్టి హర్షసాయిపై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. హర్షసాయి తనను ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసి తన దగ్గర నుంచి రూ. 2కోట్లు కాజేసినట్లుగా ముందుగా కేసు పెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఏపీలో దిశ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న హర్షసాయిని అక్కడి ప్రభుత్వం తొలగించింది.

## రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఆర్పీ పట్నాయక్ ఫిర్యాదు.. విషయం ఏంటంటే..

**హైదరాబాద్‌-నవభూమి:** తన కుమారుడు వైష్ణవ్‌పై కళాశాలలో సీనియర్ విద్యార్థి దాడి చేయడంపై ప్రముఖ సంగీత, సినీ దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ గురువారం రాత్రి రాయదుర్గం పోలీసులను ఆశ్రయించారు. సీనియర్ విద్యార్థులు తరచూ ర్యాగింగ్ చేస్తూ దాడి చేస్తున్నారంటూ ఆయన ఫిర్యాదు చేశారు. ఓ ప్రైవేటు కళాశాలలో వైష్ణవ్ ఎంబీఏ చదువుతున్నాడని, కళాశాల బస్సులో ఇంటికి వస్తున్న సమయంలో సీనియర్ విద్యార్థి శ్యామ్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని పోలీసులకు ఆర్పీ తెలిపారు. తీవ్రంగా కొట్టి చెవి కొరికినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఘటనను కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని పట్నాయక్ చెప్పారు. అందుకే పోలీసులను ఆశ్రయించినట్లు వెల్లడించారు. దాడి జరగడంతో వైష్ణవ్ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నట్లు ఆయన తెలిపారు. ఆర్పీ పట్నాయక్ ఫిర్యాదు స్వీకరించిన రాయదుర్గం పోలీసులు.. నిందితుడు శ్యామ్‌పై కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు

## చిన్నమ్మకు ఉద్వాసన?

**(1వపేజీ తరువాయి)**వ్యవహరిస్తున్నారని మొదటి నుంచి ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో మొదటి నుంచి బీజేపీలో ఉన్నవారికి కాకుండా టీడీపీ నుంచి బీజేపీలో చేరిన నేతలకే సీట్లు కేటాయించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా తన సామాజికవర్గానికి చెందినవారికే ఆమె ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వచ్చాయి. ఈ అంశానికి సంబంధించి ఆమెపై పార్టీ అధిష్టానానికి కూడా కొందరు నేతలు ఫిర్యాదు చేశారు.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ సంస్థాగతంగా బలపడాలంటే పురందేశ్వరిని అధ్యక్షురాలిగా తప్పించాలనే డిమాండ్లు వచ్చాయి. దీంతో ఆమెను అధ్యక్షురాలిగా తప్పిస్తారని టాక్ నడుస్తోంది.

పురందేశ్వరి స్థానంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా నియమిస్తారని చెబుతున్నారు. ఆయన ఈ ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రాజంపేట లోక్ సభా నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. నల్లారి కిరణ్ పై వైసీపీ నేత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజయం సాధించారు.ఈ నేపథ్యంలో అక్టోబర్ లో పురందేశ్వరిని రాష్ట్ర అధ్యక్షురాలిగా తప్పించొచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ బాధ్యతలను కిరణ్ కుమార్ రెడ్డికి ఇస్తారని అంటున్నారు. ఇప్పటికే ఈ మేరకు బీజేపీ అధిష్టానం కిరణ్ కుమార్ రెడ్డితో చర్చించిందని పేర్కొంటున్నారు.

## మంత్రి పొంగులేటి ఇంట్లో కొనసాగుతోన్న ఈడీ సోదాలు

**హైదరాబాద్‌-నవభూమిబ్యూరో:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. లగ్జరీ వాచ్‌ల కుంభకోణం నేపథ్యంలో అధికారులు ఈ సోదాలు చేపట్టారు.ఆయన ఇల్లు, ఫామ్‌హౌజ్ తదితర ఐదు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన కుమారుడు హర్ష రెడ్డికి కస్టమ్స్ అధికారులు నోటీసులు ఇచ్చారు. సింగపూర్ నుంచి చెన్నై పోర్టుకు ఖరీదైన వాచ్‌లు వచ్చినట్లు గుర్తించారు. అలోకం నవీన్ కుమార్ మధ్యవర్తిగా ఫహెర్దీన్ ముబీన్ నుంచి వాచ్‌లను హర్ష కొనుగోలు చేసినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు.

# జగన్‌ను తిరుమలకు వెళ్లొద్దని చెప్పలేదు

**(1వపేజీ తరువాయి)**పెందుకు మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

"ఇటీవల తితిదేలో చోటుచేసుకున్న పరిణామాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో భక్తులు ఆందోళనలో ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో తిరుపతిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉంది. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయి. తిరుమలకు వెళ్లాలంటే ఎవరైనా ఆచారాలు, నియమాలు పాటించాల్సిందే. ఆచారాలు పాటించకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. భక్తులు పవిత్రంగా భావించే క్షేత్రాన్ని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇతర మతాలను గౌరవించాలి. సొంత మతాన్ని ఆచరించాలి" అని చంద్రబాబు అన్నారు.

**నెయ్యి కల్తీ జరగలేదని మీరు ఎలా చెబుతున్నారు..**

"ఇంతకుముందు జగన్ నియమాలు ఉల్లంఘించి తిరుమల వెళ్లారు. చాలా మంది డిక్లరేషన్ ఇచ్చి గౌరవంగా దర్శనం చేసుకున్నారు. ఇతర మతాలను గౌరవించడం అంటే.. ఆయా ఆలయాల సంప్రదాయాలను పాటించడమే. బైబిల్‌ను నాలుగు గోడల మధ్యే ఎందుకు చదవాలి..చర్చికి కూడా వెళ్లి బైబిల్ చదవొచ్చు. చెప్పిన అబద్ధాన్నే పదే పదే చెబుతున్నారు. నెయ్యి కల్తీ జరగలేదని అంటున్నారు. ఏఆర్ డెయిరీ 8 ట్యాంకర్లు పంపింది.. అందులో 4 ట్యాంకర్లు వాడారు. ఈ నివేదిక ఇచ్చింది ఎన్‌డీడీబీ.. మేం కాదు. ఈ నివేదిక దాస్తే మేం తప్పు చేసినట్లే అవుతుంది. నెయ్యి కల్తీ జరగలేదని మీరు ఎలా చెబుతున్నారు. అడల్టరేషన్ పరీక్షకు గతంలో మీరు ఎందుకు పంపలేదు? టెండర్లు పిలిచేందుకు నిబంధనలు ఎందుకు మార్చారో చెప్పాలి? నాసిరకం పదార్థాలతో ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. ఈవో చెప్పలేదు.. నివేదికలు లేవు అంటూ అబద్ధాలు చెబుతున్నారు. రామతీర్థం, అంతర్వేది ఘటనలపై ఇప్పటి వరకు విచారణ జరగలేదు. క్రైస్తవుడిని అని ఒప్పుకొన్నాక డిక్లరేషన్ ఇచ్చేందుకు ఇబ్బంది ఏంటి? మీరు చేసిన అబద్ధాలను ఖండించకుంటే అవే నిజమని అనుకుంటారు. తప్పు జరిగినప్పుడు విచారం వ్యక్తం చేయాలి.. ఎదురుదాడి కాదు. స్వామి వారికి మీరు చేసిన అపచారాలు నేను కప్పిపుచ్చాలా? రాజకీయ ముసుగులో నేరస్థులు వస్తే ఇలాంటివే జరుగుతాయి"

**తిరుమలకు వెళ్తే ఆలయ సంప్రదాయాలు పాటించాల్సిందే**

"రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు, అర్హతలు మీకున్నాయా? ఇష్టమైతేనే తిరుమలకు వెళ్లండి లేకపోతే వెళ్లొద్దు. తిరుమలకు వెళ్తే ఆలయ సంప్రదాయాలు పాటించాల్సిందే. అన్య మతస్థులు ఎవరు వచ్చినా తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిందే. భక్తుల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెవరిచ్చారు. దళితులను ఆలయాల్లోకి రానీయడం లేదని మీకెవరు చెప్పారు? సీఎంగా ఉన్నప్పుడే చట్టాలను ఉల్లంఘించానని ఎలా చెబుతారు? చట్టాలను సంప్రదాయాలను గౌరవించడంలో మొదటి వ్యక్తిగా సీఎం ఉండాలి.స్వామివారిని రాజకీయాలకు, వ్యాపారాలకు వాడుకోవడం మీరు చేసిన తప్పు. తితిదే అధికారుల నియామకంలో మీరు చేసింది అధికార దుర్వినియోగం. తిరుమలలో తెలిసీ తెలియక పొరపాట్లు చేస్తే సంప్రోక్షణ చేస్తారు. ఈ నెల 23న శాంతియాగం చేశారు. క్వాలిటీ, స్వచ్ఛత పవిత్రత చాలా ముఖ్యం. వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అపవిత్రత జరగకుండా చూస్తాం. కల్తీ ఘటనలో తప్పు చేసిన అందరిపై చర్యలు ఉంటాయి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆ విషయం చెప్పకపోతే వేంకటేశ్వరస్వామికి ద్రోహం చేసిన వ్యక్తిని అవుతా: చంద్రబాబు**

మన రాష్ట్రంలో ఎన్నో పవిత్ర పుణ్యక్షేత్రాలు ఉన్నాయని, భవిష్యత్తులో ఏ దేవాలయంలో అపవిత్రత జరగకుండా చూస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

"ఇంట్లో పూజ చేసినా పవిత్రమైన భావంతో చేస్తాం. దేవుని దగ్గర చౌక నెయ్యితో ప్రసాదం చేశారు. చెప్పినా వినకపోతే ఎన్‌డీడీబీకి పంపించాం. తిరుమలకు పంపిన నెయ్యిలో యానిమల్ ఫ్యాట్ కూడా ఉందని వాళ్లు సర్టిఫై చేశారు. ఆ విషయం నేను చెప్పకపోతే వేంకటేశ్వరస్వామికి ద్రోహం చేసిన వ్యక్తిని అవుతాను. అందుకే ప్రజలకు చెప్పాను. భవిష్యత్తులో వేంకటేశ్వరస్వామి వద్ద కానీ, ఏ దేవాలయంలో కానీ.. అపచారాలు చేయకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. పవిత్రత, స్వచ్ఛత మనం కాపాడకుంటే అవే మనల్ని కాపాడుతాయి.

నాకు బాగా నచ్చిన పుణ్యక్షేత్రాల్లో పుట్టపర్తి ఒకటి. పుట్టపర్తి సాయిబాబా కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా చేశారు. విజయవాడకు వరదలొస్తే ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇప్పటి వరకు రూ.425 కోట్లు వచ్చాయి. నా చరిత్రలో చాలా సంక్షోభాలు చూశాను కానీ, ఈసారి ప్రజలు స్ఫూర్తి, నమ్మకంతో ముందుకొచ్చారు" అని చంద్రబాబు అన్నారు.

## శ్రీ రాముడి భక్తులకు అదిరిపోయే వార్త

**హైదరాబాద్‌-నవభూమి:** అయోధ్య శ్రీరాముడిని దర్శించుకోవాలనుకుంటున్న తెలుగు రాష్ట్రాల భక్తులకు శుభవార్త. ఇండిగో ఎయిర్‌లైన్స్ శుక్రవారం హైదరాబాద్ నుంచి అయోధ్య, కాన్పూర్, ప్రయాగ్‌రాజ్‌లకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించింది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఏడు డైరెక్ట్ విమాన సర్వీసులను షురూ చేసింది. రాజ్‌కోట్, అగర్తల, జమ్మూ, ఆగ్రా, కాన్పూర్, అయోధ్య, ప్రయాగ్‌రాజ్‌ల మధ్య నడుస్తాయి. విమానయాన సంస్థ సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో వారానికి నాలుగు సార్లు అయోధ్యకు సర్వీసులు నడపనుంది. స్పైస్‌జెట్ జూన్ 1న హైదరాబాద్ నుంచి అయోధ్యకు విమానాలను నిలిపేసింది. దాదాపు మూడు నెలల విరామం తర్వాత ఈ కొత్త సర్వీస్ అందుబాటులోకి తీసుకువచ్చారు. సెప్టెంబర్ 27 నుంచి హైదరాబాద్–కాన్పూర్, హైదరాబాద్– అయోధ్య మధ్య వారానికి 4 రోజుల సర్వీసును, సెప్టెంబర్ 28 నుంచి హైదరాబాద్–ప్రయాగరాజ్, హైదరాబాద్–ఆగ్రా మధ్య వారానికి 3 రోజుల సర్వీసును ప్రారంభించనున్నారు. భాగ్యనగరం నుంచి నెల రోజుల్లో 7 కొత్త సర్వీసులు ప్రారంభం కావడం పట్ల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ నూతన సర్వీసులు ఆయా నగరాల మధ్య ప్రయాణికుల డిమాండ్‌ను నెరవేరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 'హైడ్రా' భయంతో మహిళ ఆత్మహత్య

**(1వపేజీ తరువాయి)**కూల్చివేశారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని చెప్పినా పట్టించుకోకుండా కూల్చేశారని బాధితుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ వివరణ ఇవ్వాలని సూచించిన హైకోర్టు.. నేరుగా లేదా ఆన్‌లైన్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

## పర్యాటక ప్రాంతాలు విద్యార్థులకు ఉచితం

**(1వపేజీ తరువాయి)**దత్తత తీసుకొని పరిరక్షించాలని సీఐఐకి ముఖ్యమంత్రి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించి ప్రస్తుత భవనాన్ని పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం, సిటీ కాలేజ్ భవనం, పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ సెయిల్‌లో విలీనం

**(1వపేజీ తరువాయి)**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ మనుగడ కోసం సెయిల్‌లో విలీన అంశాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఏపీలో వరద బాధితులకు రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం

**అమరావతి–నవభూమి:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలు, వరదలతో విలవిల్లాడిన ఆంధ్రప్రదేశ్‌కు రిలయన్స్ ఫౌండేషన్ సాయం చేసేందుకు ముందుకొచ్చింది. తన వంతుగా సీఎం సహాయ నిధికి రూ.20 కోట్ల సాయాన్ని అందజేసింది.ఈ మేరకు రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, పీవీఎల్ మాధవరావు సీఎం చంద్రబాబును కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విపత్తు నుంచి వరద బాధితులను ఆదుకోవడంలో వారు అందించిన సహకారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రిలయన్స్ ప్రతినిధులు తనకు చెక్కు అందజేసిన ఫొటోను సీఎం తన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు.మరోవైపు, తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రిలయన్స్ ఫౌండేషన్ శుక్రవారం ఉదయం రూ.20 కోట్లు విరాళం అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చెక్కు అందజేశారు.


## జగన్ తిరుమల పర్యటన రద్దు

**(1వపేజీ తరువాయి)**అన్యమతస్తులు ఎవరైనా శ్రీవారి దర్శనానికి వచ్చే ముందు తప్పనిసరిగా తమకు శ్రీవారిపై అచంచల విశ్వాసం ఉందని పేర్కొంటూ డిక్లరేషన్ పై సంతకం చేయాల్సి ఉందన్నారు.మరోవైపు తిరుమల తిరుపతి దేవస్థానమ్స్ (టీటీడీ) అధికారులు సైతం జగన్ నుంచి డిక్లరేషన్ నుంచి తీసుకోవాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇంకోవైపు సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 24 వరకు తిరుపతిలో సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలకు ఆస్కారం లేదని పోలీసులు ఆంక్షలు విధించారు. నిబంధనలు మీరితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మరోవైపు జగన్ తిరుమలకు వస్తే అడ్డుకోవడానికి పలు హిందూ సంఘాలు సైతం సిద్ధమయ్యాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అనవసరమైన గొడవలు, ఆందోళనలకు తావివ్వకూడదనే ఉద్దేశంతోనే జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని చెబుతున్నారు.

మరోవైపు జగన్ శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ పై సంతకం చేయాల్సి ఉంటుంది. సంతకం చేయడానికి ఇష్టపడకపోతే ఆయనను దర్శనానికి అనుమతించబోరని సమాచారం. ఈ నేపథ్యంలోనే జగన్ తన పర్యటనను రద్దు చేసుకున్నారని అంటున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ శనివారం 28। సెప్టెంబర్। 2024



## ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ప్యానెల్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ-నవభూమి::** దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సరిగా లేని అంశంపై ఇవాళ సుప్రీంకోర్టు( సీరియస్ అయ్యింది. వాయు నాణ్యతను పర్యవేక్షించడానికి, కాలుష్యాన్ని నియంత్రించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాయు నాణ్యత నిర్వహణ కమీషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, ఏజీ మాసిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. గాలిలోనే మొత్తం కలుషితం ఉన్నదని, ఎన్సీఆర్ రాష్ట్రాలకు



చెప్పినట్లు ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ పనిచేయడం లేదని జస్టిస్ ఓకా తెలిపారు. కమిటీలు ఏర్పాటు చేసి ఒక్క చర్య కూడా తీసుకోవడం లేదన్నారు. సీఏక్యూఎం పూర్తిగా పనిచేయలేదని చెప్పడం లేదని, కానీ అనుకున్న రీతిలో ఆ ప్యానెల్ పర్ఫార్మ్ చేయలేదని జస్టిస్ ఓకా వెల్లడించారు.

శీతాకాల సమయంలో ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో తీవ్ర వాయు కాలుష్యం నమోదు అయ్యే విషయం తెలిసిందే. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల హర్యానా, పంజాబ్ రాష్ట్రాల నుంచి భారీ స్థాయిలో వాయు కాలుష్యం జరుగుతున్నది. మీరు తీసుకున్న చర్యల వల్ల కాలుష్యం తగ్గిందాఅని సీఏక్యూఎం చైర్మెన్ రాజేశ్ వర్మను సుప్రీంకోర్టు అడిగింది.

## స్కూల్‌కు విజయం కోసం.. బాలుడ్ని బలి



**లక్నో-నవభూమి:** స్కూల్‌కు విజయం సిద్ధించేందుకు బాలుడ్ని నరబలి ఇచ్చారు. ఆ విద్యార్థి అనారోగ్యానికి గురైనట్లు తండ్రికి ఫోన్ చేసి చెప్పారు. చివరకు స్కూల్ డైరెక్టర్ కారులో బాలుడి మృతదేహం లభించింది. ఆ స్కూల్ వెనుక బావి వద్ద నరబలి ఆనవాళ్లను పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ స్కూల్ యజమాని, స్కూల్ డైరెక్టర్ అయిన అతడి కుమారుడు, ముగ్గురు టీచర్లతో సహా ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో ఈ దారుణం జరిగింది. రస్‌గవాన్‌లోని డీఎస్ పబ్లిక్ స్కూల్ ఆర్థిక సమస్యల్లో ఉంది. దీంతో నరబలి ఇస్తే ఈ సమస్య తొలగడంతోపాటు స్కూల్‌కు విజయం లభిస్తుందని డైరెక్టర్ తండ్రి నమ్మాడు.

కాగా, సెప్టెంబర్ 22న హాస్టల్‌లో ఉండే రెండో తరగతి చదువుతున్న 11 ఏళ్ల కృతార్థ్ నిద్రిస్తుండగా స్కూల్ వెనుక ఉన్న బావి వద్దకు తీసుకెళ్లి నర బలి ఇచ్చేందుకు స్కూల్ ఓనర్, డైరెక్టర్, టీచర్లు ప్రయత్నించారు. హాస్టల్ నుంచి బయటకు తీసుకెళ్తుండగా నిద్ర నుంచి లేచిన ఆ బాలుడు భయంతో ఏడ్వడంతో అతడి గొంతు నొక్కి చంపారు. ఆ తర్వాత విద్యార్థి తండ్రికి స్కూల్ సిబ్బంది ఫోన్ చేశారు. అతడి కుమారుడు అనారోగ్యానికి గురయ్యాడని చెప్పారు.

మరోవైపు బాలుడి తండ్రి ఆ స్కూల్‌కు చేరుకోగా అతడి కుమారుడ్ని స్కూల్ డైరెక్టర్ కారులో హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్లు సిబ్బంది తెలిపారు. దీంతో బాలుడి తండ్రి, మరి కొందరు కలిసి ఆ కారును అనుసరించి దానిని ఆపేందుకు ప్రయత్నించారు. చివరకు సదాబాద్ వద్ద ఆ కారును అడ్డుకున్నారు. కారులో బాలుడి మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

కాగా, స్కూల్ వెనుక ఉన్న బావి వద్ద నర బలికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించినట్లు పోలీసులు తెలిపారు. సెప్టెంబరు 6న కూడా 9 ఏళ్ల విద్యార్థిని బలి ఇచ్చేందుకు ప్రయత్నించి విఫలమైనట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో స్కూల్ యజమాని జశోధన్ సింగ్, అతడి కుమారుడు, స్కూల్ డైరెక్టర్ దినేష్ బాఘేల్, ముగ్గురు ఉపాధ్యాయులతో సహా ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రికార్డ్ దిశగా యూఎస్ వెళ్లే భారతీయుల సంఖ్య.. ఎన్ని లక్షలో తెలుసా?



**న్యూఢిల్లీ- నవభూమి:** ఈ ఏడాది రికార్డు స్థాయిలో భారతీయులు అమెరికా వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకూ ఈ ఎనిమిది నెలల్లోనే సుమారు 15.5 లక్షల మంది భారతియూలు యూఎస్ చేరుకున్నారు. ఈ ట్రెండ్ ఇలానే కొనసాగితే గత ఏడాదిలో నమోదైన 17.6 లక్షల రికార్డ్ బ్రేక్ అవ్వడం ఖాయమని అంటున్నారు. అవును... అమెరికా వెళ్లే భారతీయుల సంఖ్య ఈ ఏడాది సరికొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని అంటున్నారు. సెప్టెంబర్ లో విద్యార్థి సీజన్ ముగిసే సమయానికి.. గత సంవత్సరం గణాకాలు సరిపోలవచ్చని.. ఈ ఇయర్ ఎండింగ్ కి మాత్రం కొత్త నెంబర్ నమోదవ్వొచ్చని అంటున్నారు. అమెరికాలో ఉన్న 51 లక్షల మంది బలమైన భారతీయ ప్రవాసులు ఉండటంతో.. ఇక్కడ నుంచి పెద్ద సంఖ్యలో సందర్శించేందుకు స్నేహితులు, బంధువులు ప్రయాణిస్తారు. ఈ నేపథ్యంలో... జనవరి-ఆగస్టు 2024లో అమెరికా వచ్చే అంతర్జాతీయ సందర్శకుల రెండో అతిపెద్ద ఓవర్సీస్ స్టోర్ మార్కెట్ గా భారత్ అవతరించింది. ఈ సందర్భంగా స్పందించిన ఢిల్లీలోని యూఎస్ ఎంబసీలోని వాణిజ్య వ్యవహారాల మంత్రి సలహాదారు జోనాథన్ ఎం హీమర్ ఈ వివరాలు వెల్లడించారు. యూఎస్ తో భూసరిహద్దును పంచుకునే కెనడా, మెక్సికో అత్యధిక సంఖ్యలో అంతర్జాతీయ సందర్శకులను యూఎస్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఇలా భూసరిహద్దు పంచుకునే దేశాలు కాకుండా... 2023లో యూకే, జర్మనీల తర్వాత అధిక సంఖ్యలో అంతర్జాతీయ సందర్శకులను యూఎస్ కు పంపుతున్న మూడో అతిపెద్ద ఓవర్సీస్ సోర్స్ కంట్రీగా భారత్ ఉంది. వాస్తవానికి 2019లో ఈ విషయంలో భారత్ 10వ అతిపెద్ద సోర్స్ మార్కెట్ గా ఉండేది. ఈ వ్యవహారంపై స్పందించిన నేషనల్ ట్రావెల్ అండ్ టూరిజం ఆఫీస్ డైరెక్టర్ బ్రియాన్ బీల్ మాట్లాడుతూ... 2027 నాటికి ఏటా 280 బిలియన్ డాలర్లు ఖర్చు చేసే 9 కోట్ల మంది సందర్శకులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

## తీర్పులో వ్యాఖ్యలు సమీక్షించాలన్న గుజరాత్ పిటిషన్ తిరస్కరణ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: బిల్కిసబానో కేసులో దోషులను ముందస్తుగా విడుదల చేయడాన్ని కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పులో చేసిన వ్యాఖ్యలను సమీక్షించాలని కోరుతూ గుజరాత్ ప్రభుత్వం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను గురువారం సుప్రీంకోర్టు తిరస్కరించింది. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లలో సామూహిక అత్యాచారానికి గురయిన బిల్కిసబానో కేసులో శిక్ష పడ్డ 11 మంది ముద్దాయిలను రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా విడుదల చేసింది.ఆ నిర్ణయాన్ని ఈ ఏడాది జనవరిన సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ సందర్భంగా ఇచ్చిన తీర్పులో రాష్ట్ర ప్రభుత్వంపై కొన్ని వ్యాఖ్యలు చేసింది. 'అధికారాన్ని లాక్కోవడం', 'విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేయడం' వంటి పదాలను ఉపయోగించింది. వీటిపై సమీక్ష జరపాలని కోరుతూ ఆ రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై ఓపెన్ కోర్టులో విచారణ జరిగేలా లిస్టు చేయాలని కోరింది. పరిశీలించిన జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఎలాంటి సమీక్ష అవసరం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. పోలీసులపై గ్రామస్తులు దాడి, వీడియో వైరల్



**న్యూఢిల్లీ-నవభూమి:** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. ఆ వ్యక్తి చనిపోవడానికి పోలీసులు కారణమని గ్రామస్తులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలీసులపై దాడి చేయడంతోపాటు కర్రలతో కొట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో ఒక ట్రాక్టర్‌ను పోలీసులు వెంబడించారు. పోలీసులను తప్పించుకునే క్రమంలో వేగంగా వెళు తున్న ఆ ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో సోను అనే వ్యక్తి ట్రాక్టర్ కింద పడి మరణించాడు.

కాగా, ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఠాకూర్‌ద్వారా-జస్పూర్ రహదారిని దిగ్బంధించారు. సోను మరణానికి కారణమైన పోలీసులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తుల నిరసనను భగ్నం చేసేందుకు ప్రయత్నించిన పోలీసులపై వారు తిరుగబడ్డారు. రాళ్లు రువ్వడంతోపాటు కర్రలతో పోలీసులపై దాడి చేశారు. దీంతో పోలీసులు పరుగులు తీశారు. ఈ దాడిలో ఒక పోలీస్ అధికారి స్పృహతప్పి పడిపోయాడు. మరోవైపు ఆ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీస్ అధికారులు దిగి వచ్చారు. నలుగురు పోలీసులపై హత్య కేసు నమోదు చేశారు. గ్రామస్తుల ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. కాగా, గ్రామస్తులు కర్రలతో పోలీసులపై దాడి చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ముంబైలో బంగ్లాదేశ్ పోర్న్ స్టార్ అరెస్టు



**ముంబై-నవభూమి:** బంగ్లాదేశీ పోర్న్ నటి) రియా బర్డేని ముంబై సమీపంలో అరెస్టు చేశారు. ఉల్లాస్‌నగర్‌లోని హిల్‌లైన్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. నకిలీ ఇండియా పాస్‌పోర్టుతో ఉంటున్నట్లు గుర్తించారు. అంబర్‌నాథ్ ప్రాంతంలో ఓ బంగ్లాదేశీ కుటుంబం నకిలీ డాక్యుమెంట్లతో జీవిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ ఘటనలో పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ఆ కుటుంబం అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అమరావతిలో ఉన్న ఓ వ్యక్తి .. రియా డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసినట్లు తేలింది. ఆమెతో పాటు మరో ముగ్గురి డాక్యుమెంట్లను కూడా ఫోర్జరీ చేశారు. హిల్ లైన్ పోలీసులు రియాపై కేసు రిజిస్టర్ చేశారు. నిందితురాలి పేరెంట్స్ ప్రస్తుతం ఖతార్‌లో ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు.

## ఆయన ధైర్యవంతుడైన నిజాయితీ గల రాజకీయ నాయకుడు.. రాహుల్‌పై సైఫ్ అలీఖాన్ ప్రశంసలు



**న్యూఢిల్లీ- నవభూమి:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రశంసల వర్షం కురిపించారు. రాహుల్ ఎంతో ధైర్యవంతుడైన నిజాయితీ గల రాజకీయ నాయకుడని కొనియాడారు. ఓ జాతీయ మీడియా నిర్వహించిన చర్చా వేదికలో పాల్గొన్న సైఫ్ అలీఖాన్.. రాజకీయ నేతల గురించి చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఎలాంటి నాయకుడిని ఇష్టపడతారు..?' అంటూ వ్యాఖ్యాత సైఫ్‌ను ప్రశ్నించగా.. ధైర్యంగా, నిజాయతీగా ఉండే రాజకీయ నాయకులంటే తనకు ఇష్టమని సమాధానమిచ్చారు. దీంతో ప్రధాని మోదీ, అరవింద్ కేజ్రీవాల్, రాహుల్ గాంధీ పేర్లను వ్యాఖ్యాత సూచించి వీరిలో ఎవరిని ఎంచుకుంటారు అని అడిగారు. దీనికి సైఫ్ అలీఖాన్ బదులిస్తూ.. ఈ ముగ్గురు నేతలూ ఎంతో ధైర్యవంతులైన రాజకీయ నాయకులే అని చెప్పారు. అయితే, వీరిలో రాహుల్ గాంధీ తీరు తనను ఎంతగానో ఆకట్టుకున్నట్లు చెప్పారు. గతంలో ఆయన చేసే పనులు, మాటలను కొందరు అగౌరవపరిచేవారని గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల నుంచి ప్రజల్లో తన ఇమేజ్‌ను పెంచుకునేందుకు రాహుల్ తనను తాను ఎంతో మార్చుకున్నట్లు వివరించారు. ఇందుకోసం ఆయన చాలా కష్టపడ్డారని.. ఈ ప్రయాణం తనను ఎంతో ఆకట్టుకున్నట్లు సైఫ్ అలీఖాన్ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం నటుడి వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన 'దేవర' చిత్రంలో విలన్‌గా నటించారు. ఈ సినిమాలో భైర పాత్రలో ఆకట్టుకున్నారు. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో కొరటాల శివ దర్శకత్వం వహించిన దేవర రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 నేడు (సెప్టెంబర్ 27న) థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. విడుదలైన అన్ని సెంటర్లలో పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ చిత్రంతో జాన్వీకపూర్ తెలుగు ప్రేక్షకులకు పరియమైంది. ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కించారు.

## హెలికాప్టర్ షాట్.. ఆకట్టుకుంటున్న చీనాబ్ రైలు వంతెన దృశ్యాలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర వీడియోను పంచుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చీనాబ్ రైల్వే వంతెనకు సంబంధించిన ఉత్కంఠభరితమైన దృశ్యాన్ని చూపించే వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. 'హెలికాప్టర్ షాట్- చీనాబ్ బ్రిడ్జ్' అంటూ ఆయన షేర్ చేసిన ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. చీనాబ్ రైలు వంతెనను భారతీయ రైల్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ వంతెన జమ్మూ కశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసి జిల్లా బక్కల్ %-% కౌరీ మధ్య ఉంది. కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టులో భాగంగా చీనాబ్ వంతెనను నిర్మించారు. నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున చీనాబ్ నదిపై 1,315 మీదర్ల పొడవైన వంతెనను నిర్మించారు. చైనాలోని బెయిసాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే వంతెన పేరుపై ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. ఇక పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం విశేషం. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఈ రైల్వే వంతెన నిర్మాణం దాదాపు పూర్తైంది. ఈ చారిత్రక వంతెనపై ఈ ఏడాది జూన్ 20న తొలి రైలు ట్రయల్ రన్‌ను కూడా విజయవంతంగా నిర్వహించారు. తద్వారా కశ్మీర్‌లోని రియాసి నుండి బారాముల్లా వరకు రైలు సేవల ప్రారంభానికి మార్గం సుగమం చేశారు.

## 115 ఓట్లతో బీజేపీ అభ్యర్థి గెలుపు, ఆప్ అభ్యర్థికి ఓట్లు నిల్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ మున్సిపల్ స్టాండింగ్ కమిటీకి ఖాళీ అయిన ఏకైక సీటును బీజేపీ కైవసం చేసుకుంది. ఆ పార్టీ అభ్యర్థి సుందర్ సింగ్ 115 ఓట్లు గెలుచుకోగా, ఆమ్ ఆద్మీ పారీ పార్టీ అభ్యర్థికి ఒక్క ఓటు కూడా రాలేదు. 'ఆప్' అధిష్టానం నిర్ణయం మేరకు ఆ పార్టీ కౌన్సిలర్లు ఈ ఎన్నికలను బహిష్కరించగా, కాంగ్రెస్ సైతం ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయింది. దీంతో పోటీ లేకుండానే బీజేపీ అభ్యర్థి గెలుపొందారు. అడిషనల్ కమిషనర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు.

## స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్ రైలుపై రైళ్ల దాడి..

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో రైళ్లపై దాడులు, పట్టాలు తప్పించేందుకు జరుగుతున్న కుట్రలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్ రైలుపై కొందరు దుండగులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకు సైతం గాయాలయ్యాయి. %వివరాల్లోకి వెళితే.. బీహార్ రాష్ట్రంలోని సమస్తిపూర్ జిల్లాలో స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్ రైలుపై గురువారం రాత్రి రాళ్ల దాడి జరిగింది. రైలు జైనగర్ నుంచి ఢిల్లీకి వెళ్తోంది. ఈ క్రమంలో ముజఫర్‌పూర్ సమస్తిపూర్ మార్గంలో రైలుపై దుండగులు రాళ్ల దాడి చేశారు. ఈ దాడిలో రైలు ప్యాంట్రీకార్, పక్క కోచ్‌ల అద్దాలు ధ్వంసమయ్యాయి. స్లీపర్ కోచ్‌పై కూడా రాళు రువ్వారు. సమస్తిపూర్ రైల్వే స్టేషన్ ఔటర్ సిగ్నల్ సమీపంలో రాత్రి 8:50 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ఈ దాడిలో పలువురు ప్రయాణికులు గాయపడినట్లు తెలిసింది. వారికి హుటాహుటిన సమస్తిపూర్‌లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మరోవైపు రాళ్ల దాడి ఘటనపై రైల్వే పోలీసులు గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేశారు. దుండగుల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. దాడి కారణంగా రైలు 45 నిమిషాలు ఆలస్యమైంది. కాగా, గత వారం కూడా ఈ రైలు పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. ఢిల్లీ జైనగర్ మార్గంలో ఘాజీపూర్‌లోని రాజ్‌దేపూర్ సమీపంలో ట్రాక్‌పై ఉంచిన చెక్క దిమ్మెను ఢీ కొట్టింది. అయితే, ఆ ఘటనలో రైలు త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకుంది. అప్పుడు ఇంజిన్ భాగం దెబ్బతినింది.

## 8 నిమిషాల్లో మరణశిక్ష అమలు పూర్తి...



**న్యూఢిల్లీ-నవభూమి:** మరణశిక్ష అమలు పలు రకాలనే సంగతి తెలిసిందే. ఇందులో కొన్ని ఉరివేసి చేస్తే.. మరికొన్ని దేశాల్లో తుపాకీతో బహిరంగంగా కాల్చి కూడా మరణశిక్ష అమలు చేస్తుంటారు. ఈ సమయంలో తాజాగా అమెరికాలో నైట్రోజన్ గ్యాస్ ప్రయోగం ద్వారా దోషికి మరణశిక్ష అమలు చేశారు. అయితే ఇలాంటి శిక్ష అమలు చేయడం ఇది రెండోసారి. అవును... ఇటీవల నైట్రోజన్ గ్యాస్ తో దోషికి మరణశిక్ష అమలు చేయడం తీవ్ర చర్చనీయాంశం అయిన సంగతి తెలిసిందే. అయితే.. తాజాగా ఈ పద్ధతిలో రెండోసారి శిక్ష అమలుచేశారు. పని ప్రదేశంలో ముగ్గురుని చంపిన కేసులో దోషిగా తేలిన మిల్లర్ అనే వ్యక్తికి అలబామాలో ఈ శిక్ష అమలు చేశారు. %యాశ్రీంశీ =ఘుం% - యూఎస్ లో గన్ కల్చర్... బైడెన్ తెచ్చిన కొత్త చట్టం ఏమిటంటే..? ఈ శిక్ష ఎలా అమలు చేశారు?: దక్షిణ అలబామా జైలులో పని ప్రదేశంలో ముగ్గురిని చంపిన కేసులో దోషిగా తేలిన అలాన్ యుగేని మిల్లర్ (59) ముఖానికి అధికారులు మాక్స్ బిగించారు. అనంతరం ఆ మాస్క్ ద్వారా లోపలికి నైట్రోజన్ గ్యాస్ ను పంపించడం మొదలుపెట్టారు. దీంతో... రెండు నిమిషాల్లోనే మిల్లర్ కిందపడిపోయాడు. అనంతరం మరో ఆరు నిమిషాల తర్వాత తుదిశ్వాస విడిచాడు. ఈ నేపథ్యంలో స్పందించిన అధికారులు... మొత్తం 8 నిమిషాల్లో మరణశిక్ష అమలు పూర్తిచేసినట్లు వెల్లడించారు. అనంతరం అతడి మరణాన్ని ధృవీకరించారు. ఈ తరహా మరణశిక్ష రెండోసారి!: తాజాగా అలబామాలో నైట్రోజన్ గ్యాస్ తో మరణశిక్ష అమలు చేసిన నేపథ్యంలో..

గతంలోనూ ఒక వ్యక్తికి తొలిసారి ఈ తరహా శిక్షను అమలుచేసిన విషయం చర్చకు వచ్చింది. ఈ ఏడాది జనవరిలో హత్య కేసులో నిందితుడైన కెన్నెత్ స్మిత్ (58)కి తొలిసారి దీన్ని అమలుచేశారు! వాస్తవానికి ఈ తరహా మరణశిక్ష అమలుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో ఈ తరహా శిక్ష అమలుపై స్మిత్ తరుపు న్యాయవాదులు సుదీర్ఘంగా పోరాడారు. అయితే... ఈ పోరాటానికి న్యాయస్థానంలో ఊరట లభించలేదు. మరోపక్క.. ఈ శిక్ష అమలు సమయంలో అతడు నరకయాతన అనుభవించినట్లు మృతుడి బంధువులు ఆరోపించారు. డెలివరీ ట్రక్కు డ్రైవర్ గా పనిచేసే మిల్లర్ అనే వ్యక్తి 1999 ఆగస్టు 5న అతడు పనిచేసే కంపెనీకి వెళ్లి ఇద్దరు తోటి ఉద్యోగులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి చంపేశాడు. అనంతరం గతంలో అతడు పనిచేసిన ఆఫీసుకు వెళ్లి అక్కడ ఓ ఉద్యోగిని కాల్చి చంపేశాడు. అయితే తోటి ఉద్యోగులు తనపై వదంతులు సృష్టిస్తున్నారనే అనుమానంతో ఈ హత్యలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. దీంతో... ఈ కేసుపై లోతైన విచారణ జరిపిన అనంతరం న్యాయ్థానం అతడికి మరణశిక్ష విధించింది. అయితే... 2022లోనే అతడికి పాయిజన్ ఇంజెక్షన్ ఇచ్చి మరణశిక్ష అమలుచేయాలని అధికారులు భావించినప్పటికీ.. నరాలు దొరక్కపోవడంతో అది ఫలించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా నైట్రోజన్ గ్యాస్ తో ఆ శిక్షను అమలు చేశారు.

## ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఛఠ్ పూజ, దీపావళి నేపథ్యంలో రైల్వే కోచ్‌లు పెంపు

**న్యూఢిల్లీ-నవభూమి:** రైలు ప్రయాణికులకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుభవార్త చెప్పారు. ఛఠ్ పూజ , దీపావళి నేపథ్యంలో రైల్వే కోచ్‌ల సంఖ్యను పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 12,500 కోచ్‌లు అదనంగా జత చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. 'ఈ పండుగ సీజన్‌లో (%టవర్అజవ ంఘుంశీఅ%) 108 రైళ్లలో జనరల్ కోచ్‌ల సంఖ్యను పెంచాం. ఛఠ్ పూజ, దీపావళి ప్రత్యేక రైళ్లకు 12,500 కోచ్‌లు అదనంగా జత చేశాం. 2024-25లో పండగ వేళల్లో ఇప్పటి వరకూ మొత్తం 5,975 రైళ్లను నడపనున్నట్లు ప్రకటించాం. ఈ నిర్ణయం దాదాపు కోటి మందికిపైగా ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఈజీగా తమ గమ్యస్థానాలను కోరుకొనేందుకు సాయపడుతుంది. 2023-24లో పండుగల సీజన్‌లో 4,429 ప్రత్యేక రైళ్లను నడిపించాం' అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కాగా, దసరా, దీపావళి, ఛట్ పూజ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ ఇప్పటికే ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అక్టోబర్ 5 నుంచి నవంబర్ 12 వరకు ప్రయాణికులకు ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
శనివారం
28 । సెప్టెంబర్ । 2024



## ఒంటరి తోడేలు వరుస దాడులు.. ఇద్దరు చిన్నారులకు గాయాలు



**న్యూఢిల్లీ– నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాలో ఒంటరి తోడేలు కోసం వేట కొనసాగుతోంది. ఆరు తోడేళ్ల గుంపులోని ఐదింటిని ఇప్పటికే అధికారులు పట్టుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆరో తోడేలును బంధించేందుకు గత కొన్ని రోజులుగా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఒంటరిగా మిగిలిన ఆ తోడేలు వరుస దాడులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. %తాజాగా గురువారం రాత్రి ఈ ఒంటరి తోడేలు వరుస దాడులకు పాల్పడింది. రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ దాడిలో ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు. అందులో ఆరునెలల బాలుడు కూడా ఉండటం కలచివేస్తోంది. హార్ది పోలీస్ స్టేషన్ సమీపంలోని లోధన్‌పూర్వాలో ఐదేళ్ల చిన్నారి మమత తన అక్కతో కలిసి రాత్రి సమయంలో ఇంటి బయట నిద్రిస్తోంది. అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో గ్రామంలోకి వచ్చిన కిల్లర్ తోడేలు.. చిన్నారిని పట్టుకుని పారిపోయేందుకు ప్రయత్నించింది. బాలిక కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు తోడేలును వెంబడించారు. దీంతో అది బాలికను అక్కడే వదిలేసి అడవిలోకి వెళ్లిపోయింది. అనంతరం చిన్నారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఘమాని గ్రామంలోకి చొరబడ్డ తోడేలు తల్లి పక్కన పడుకున్న ఆరు నెలల చిన్నారిపై దాడి చేసి గాయపరిచింది.



## హైడ్రా కూల్చివేతలు.. పేదల కష్టాలు,కన్నీళ్లు

'పోలీసులు మా బ్యాగ్, బుక్స్ తీసుకునే టైం కూడా ఇవ్వకుండా ఇళ్లను కూల్చివేశారు. ఇప్పుడు ఎట్లా చదువుకోవాలో మాకు అర్థం కావడం లేదు' అంటూ హైడ్రా దురాగతాలను వివరిస్తూ అభం శుభం తెలియని చిన్నారి కన్నీటి పర్యంతమైన తీరు చూపరులను సైతం కంటతడి పెట్టించింది. రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతల కారణంగా పేదలు పడుతున్న కష్టాలు,తీస్తున్న కన్నీళ్లు, పెడుతున్న ఆక్రందనలు అన్నీ ఇన్నీ కావు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలిచ్చిన విషయం తెలిసిందే. ఆ హామీలు ఎక్కడికక్కడ పేరుకుపోయేసరికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొత్తగా 'హైడ్రా'మాకు తెరదీసింది. సీఎం రేవంత్ చేసే ఈ రాజకీయాలను 'డైవర్షన్ పాలిటిక్స్' అని ఘంటాపథంగా వర్ణించవచ్చు.

గ్రేటర్ హైదరాబాద్ నగర పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చైర్మన్‌గా ఏర్పాటు చేసిన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) వ్యవహారం రోజురోజుకు వివాదాస్పదం అవుతూనే ఉన్నది. గతంలో జంట నగరాల కేంద్రంగా వందలాది చెరువులుండేవి. వాటిని కబ్జాదారులు ఆక్రమణ చేసి, నిర్మాణాలూ చేశారు. ఇదంతా ఒకటీ, రెండు రోజుల్లో జరిగిన తతంగం కాదు. కాంగ్రెస్, టీడీపీ పాలనలోనే ఈ నిర్మాణాలు మొదలయ్యాయి. హైదరాబాద్ చుట్టూరా ధనవంతులు, రాజకీయ నాయకులు, సినిమా, వ్యాపారవేత్తలు చెరువులను, కుంటలను ఆక్రమించేసి నిర్మాణాలు చేపట్టారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులైతే పెద్ద ఎత్తున అపార్ట్‌మెంట్లను నిర్మించి మధ్య తరగతి ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఈ నిర్మాణాలకు పదో, పరకో తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇవ్వడంతో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా విస్తరించాయి. చెరువులను కబ్జా చేయడంతో వాటి నీటి నిల్వ పరిధి (ఎఫ్‌టీఎల్) రానురాను కుంచించుకుపోయింది. అనుమతులు ఇచ్చే సమయంలో చెరువులు, కుంటలను కాపాడాల్సిన నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారులు ఏం చేశారన్నది సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోయింది. దీంతో మహా నగరమైన హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడ్డప్పుడల్లా పలు కాలనీలు నీటిలో మునిగిపోతున్నాయి. ఇంత పెద్ద నగరానికి ఒక పటిష్ఠమైన భవిష్యత్తు ప్రణాళిక లేకపోవడం విచారించదగిన విషయమే. అయితే రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా అధికారులు ముందుగా చేయవలసిన పని ఏమంటే%'% హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని చెరువులున్నాయి? ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో ఏ మేరకు ఆక్రమణలు జరిగాయి? ఆక్రమించిన వారి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆక్రమణదారులకు ముందుగా నోటీసులు ఇచ్చి, ఆ తర్వాతే కూల్చివేత పనులు షురూ చేయాలి. అయితే, కబ్జా చేసిన ధనవంతుల నిర్మాణాలను కూల్చితే సమస్యేమీ లేదు. కానీ, పేద, మధ్య తరగతి ప్రజల నిర్మాణాలను కూల్చితేనే అసలు సమస్య. వాళ్లు పైసా పైసా పోగు చేసుకొని కొనుక్కున్న, లేదా కట్టుకున్న ఇండ్లు అవి. అలాంటి నిర్మాణాలను కూలిస్తే వాళ్లు పడే బాధ వర్ణనాతీతం. కబ్జాలకు ప్రధాన కారణం అసలు వీళ్లేనా, కాదా అని ఒక్కసారి తనిఖీ చేయాలి. ఒకవేళ వాళ్లే అయితే, అక్రమ నిర్మాణాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపవలసిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉన్నది. అయితే, ఈ కబ్జా పర్వంలో భాగస్వాములైన నీటిపారుదల, మున్సిపల్, రెవెన్యూ శాఖ అధికారులను తప్పుపట్టాల్సిన అవసరం లేదా అని ఒక్కసారి ప్రభుత్వం అవలోకనం చేసుకోవాలి. అధికార యంత్రాంగం పటిష్ఠంగా ఉంటే అసలు అక్రమ నిర్మాణాలు జరిగేవే కావనేది వేరే విషయం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక కాలనీలో నిర్మించిన ఆక్రమణలు కూల్చివేసినప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా రేవంత్‌రెడ్డి.. 'నిర్మితమై ఉన్నవాటిని కూల్చడం పద్ధతి కాదు, ఎంతో కొంత జరిమానా విధించి ఆ నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద లేదా?' అని ప్రశ్నించారు.

నేడు ఆ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. నాడు పేదల పక్షాన నిలిచిన రేవంత్ రెడ్డి, నేడు పేదల ఇండ్లను కూల్చడం సరైన నిర్ణయమేనా? అని ఆయన ఒక్కసారి ప్రశ్నించుకోవాలి. 'హైడ్రా' విధానం మంచిదే కావచ్చు కానీ, తెలిసో, తెలియకో ఎవరో అమ్మిన భూములను, భవనాలను కొనుక్కున్న మధ్య తరగతి ప్రజలు ఎందుకు బలి కావాలి? ఇలాంటివారికి ప్రభుత్వం భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదా? ఇలాంటివాళ్లకు ప్రభుత్వం వేరేచోట ఇంటి స్థలాలను కేటాయించాలి. అప్పుడే 'హైడ్రా' చేస్తున్న పనికి అర్థం ఉంటుంది. అంతేకానీ, హడావుడిగా ఇవి అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తే పేద ప్రజలు రోడ్డున పడతారనే విషయాన్ని ముఖ్యమంత్రి మరిచిపోకూడదు.

# రాబీస్ నియంత్రణ సాధ్యమేనా ???



**సెప్టెంబర్ 28 ప్రపంచ రాబీస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా**

ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు అరవై వేలమందికి పైగా రాబిస్ మరణాలు నమోదవుతున్నాయి. అంటార్కిటికా మినహా అన్ని ఖండాలలో ఈ వ్యాధి ఉంది. రాబిస్ వ్యాధికి సంబంధించిన మరణాలు ప్రపంచ జిడిపిపై ప్రభావం చూపుతున్నాయి. దీనిపై ప్రపంచవ్యయం 860 కోట్ల యుయస్ డాలర్లగా ఉంది. ఇక మనదేశం రేబిస్ మరణాలకు నిలయంగా మారింది. ఏడాదికి 18000 నుండి 20000 రేబిస్ మరణాలు సంభవిస్తున్నాయి. ఇవి ప్రపంచ రేబిస్ మరణాలలో 36 శాతానికి సమానం. మన దేశంలో రాబిస్ కేసులు మరణాలలో 30 నుండి 60 శాతం 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలోనే నమోదవుతున్నాయి. జాతీయ వైద్య పాలసీ (ఎన్ హెచ్ పి) ప్రకారం 2005 నుండి 2020 మధ్య మొత్తం 2863 రాబిస్ కేసులు నమోదయ్యాయని తెలిపింది. నాలుగింట మూడు వంతుల కేసులు ఐదు రాష్ట్రాలలో ఉన్నాయి. పశ్చిమబెంగాల్లో 43శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్లో 10శాతం, మహారాష్ట్రలో 8శాతం, కర్ణాటకలో 7శాతం, ఢిల్లీలో 6శాతం నమోదయ్యాయి. జాతీయ రాబిస్ నియంత్రణ కార్యక్రమం (ఎన్ ఆర్ సి పి) నివేదిక అనుసరించి 2012 నుండి 2022 మధ్య కాలంలో రాబిస్ కేసులు 6644 గా ఉన్నాయి. అండమాన్ నికోబార్, లక్షద్వీప్ దీవులను మినహాయించి, దేశవ్యాప్తంగా రేబిస్ కేసులు నమోదవుతున్నాయి. ఈ హెచ్చు తగ్గులు అధిగమించడానికి మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగించి నిజసమయ డేటాను సేకరించడానికి ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫారమ్ మనదేశంలో ప్రారంభమైంది.

కారణాలు:

రాబిస్ అనేది మానవులతో సహా ఏదైనా క్షీరదాన్ని ప్రభావితం చేసి వైరల్ జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఈ వ్యాధి సోకిన జంతువుల లాలాజలం ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ శరీరంలోకి ప్రవేశించి వెన్నుపాము నుండి మెదడుకు సోకి మరణానికి కారణమవుతుంది. దాదాపు 96 శాతం మరణాలు కుక్కకాటుకు సంబంధించినవే. రాబిస్ వ్యాధి ఉన్న కుక్కలు, నక్కలు, తోడేళ్లు, పిల్లులు, ఎలుగుబంట్లు, కోతులు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులకు వస్తుంది. ఈజబ్బుతో బాధపడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబిస్ వైరస్ బాహ్య



నాడీమండలము ద్వారా కేంద్రనాడీమండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగజేయును. గబ్బిలం నుండి వ్యాపించే రేబిస్ ఇంతవరకు మనదేశంలో నివేదించబడలేదు. ఏ క్షీరదమైనా ఈ వ్యాధికి గురికావచ్చును. కొన్ని సమయాలలో గాలిలో ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. వైరస్ పొదగడానికి 9 రోజులనుండి 90 రోజులు పడుతుంది. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశముంది. రాబిస్ వాస్తవంగా వంద శాతం ప్రాణాంతకం. జంతువులలోనైనా, మనుషులలోనైనా ఈ వ్యాధి కనిపిస్తే చనిపోవడం తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే టీకాలు వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము

వ్యాప్తి లక్షణాలు:

రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో 'ఎన్–సెఫలైటిస్' అనే ఇన్‌ఫ్లమేషన్ లక్షణాలను కలుగజేస్తుంది. ఈ జబ్బుకు రెండు రూపాలు ఉన్నాయి. ఉత్తేజకరమైన ప్రవర్తన, భ్రాంతులు, సమన్వయం లేకపోవడం, హైడ్రోఫోబియా (నీటి భయం), ఏరోఫోబియా (స్వచ్ఛమైన గాలి భయం) ఉంటుంది. కార్డియో–రెస్పిరేటరీ అరెస్ట్ కారణంగా కొన్ని రోజుల తర్వాత మరణం సంభవిస్తుంది. ఇంకొకటి గాయపడిన ప్రదేశం నుండి కండరాలు క్రమంగా పక్షవాతానికి గురవుతాయి. కోమా నెమ్మదిగా అభివృద్ధిచెంది మరణం సంభవిస్తుంది.

నివారణ:

ఈ వ్యాధి నివారణకువిస్తృత నిఘా, నిర్వహణ వ్యూహాలతో పాటు బహుళ రంగాల సహకారం అవసరం. ఈ సమస్యను పరిష్కరించడానికి భారతదేశం 2030 నాటికి రేబిస్ వ్యాధిని తొలగించడానికి జాతీయ కార్యక్రమాన్ని (ఎన్ఆర్సిపి) రూపొందించింది. 2005 నుండి 2020 సం. మధ్యలో రాబిస్ కేసులు ఒక కోటి జనాభాకు 2.36 నుండి 0.41 వరకు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ఎన్ఆర్సిపి మనుషులకు, కుక్కలకు టీకాలు వేయించడం, ప్రజలలో అవగాహన కల్పించడం కుక్కల జనాభా నిర్వహణ, అంతర్ విభాగ సమన్వయం వంటి వ్యూహాలను అనుసరిస్తోంది. మనదేశం ప్రపంచ ఆరోగ్య సంస్థ త్రైపాక్షిక కూటమి, ప్రపంచ జంతు ఆరోగ్య సంస్థ, ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ సహకారంతో 'వన్ హెల్త్' విధానాన్ని ఉపయోగించి రేబిస్ మరణాలను అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇవి కేసులు లేదా మరణాల సంఘటనల తగ్గుదలకు దోహదం చేసినప్పటికీ కార్యాచరణ సవాళ్లు, నిధుల కొరత, ప్రజలలో సామాజిక స్పృహ లేకపోవడం లాంటివి పెద్ద అవరోధాలుగా నిలుస్తున్నాయి.

గబ్బిలాలు, కోతులు వంటి ఇతర వాహకాల పాత్రను అర్థం చేసుకోవడం, పరిష్కరించడం కూడా కీలకం. కొన్ని ప్రాంతాలలో, ఈ జాతులు రాబిస్ వైరస్ రిజర్వాయర్‌లుగా కూడా పనిచేస్తాయి. వన్ హెల్త్ కెపాసిటీ పద్ధతులను అవలంబించడం వలన భారతదేశం యొక్క రాబిస్ నియంత్రణ ప్రయత్నాలను గణనీయంగా మెరుగుపరచవచ్చు. దేశంలో రేబిస్ సమస్యను పరిష్కరించడానికి జాతీయ వైద్య మిషన్ సెంట్రల్ సెక్టార్ స్కీమ్‌గా 03.10.2013న జరిగిన స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ సమావేశం ద్వారా జాతీయ రేబిస్ నియంత్రణ కార్యక్రమం ఆమోదించబడింది.

2030 నాటికి మానవ రాబిస్ నిర్మూలనకు మార్గం సుగమం చేయవచ్చు. సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా వీధి కుక్కలను నియంత్రించాలి. మానవులలో రాబిస్ మరణాలు తక్షణ తగిన వైద్య సంరక్షణ ద్వారా 100% నివారించబడతాయి. కుక్కలకు టీకాలు వేయడం అనేది ప్రజలలో రాబిస్‌ను నివారించడానికి అత్యంత తక్కువ ఖర్చుతో కూడుకున్న వ్యూహం. కుక్కలు ఇతర జంతువులకు టీకాలు వేయడం రేబిస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, ఏదైనా జంతువు కాటు వేసినవెంటనే అప్రమత్తమై వైద్య సహాయం తీసుకోవడం లాంటి చర్యల ద్వారా రేబిస్‌ను నివారించగలిగిసురక్షితమైన దేశాన్ని సృష్టించగలము.


***జనక మోహన రావు దుంగ***
***ఫోన్: 8247045230***

# బీసీ కోటా 42 శాతం సాధ్యమయ్యేనా?

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, గ్రేటర్ మున్సిపాలిటీల్లో 42 శాతం రిజర్వేషన్లను ఐదు గ్రూపులుగా వర్గీకరించి అమలుచేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో, ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. రాజ్యాంగంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లోని లోపాల ఆధారంగా వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పులు బీసీ కులాలకు శాపంగా మారాయి. ప్రజాస్వామ్యం ముసుగులో నడుస్తున్న నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో, వెనుకబడిన కులాలను కాస్త వెనుకబడిన తరగతులుగా/ వెనుకబడిన పౌరులుగా రాజ్యాంగంలో చిత్రీకరించిన పరిస్థితి. ఇప్పటికిప్పుడు బీసీ కోటా 42 శాతం అమలుచేయలేమనేది. కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తెలియని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లను స్థానిక ఎన్నికల్లో అమలుచేయాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు బీసీ నాయకులు ఆమరణ నిరాహార దీక్షలకు సైతం పూనుకున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా ఉన్నాయి. ఇటీవల బీసీ గణాంకాలు, స్థానిక సంస్థల్లో బీసీ కోటా అమలు కోసం చైర్మన్, ముగ్గురు సభ్యులతో కూడిన డెడికేటెడ్ బీసీ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. భారత రాజ్యాంగ రచనలో, తదనంతరం బీసీ రిజర్వేషన్లపై జరిగిన సవరణల్లో తీరని అన్యాయం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 1992లో 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా రాజ్యాంగంలో 243 (డీ) 243 (టీ) అధికరణలను చేర్చి ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా పద్ధతిలో, మహిళలకు 33.33 శాతంగా, బీసీలకు స్పష్టమైన కోటా శాతాన్ని తెలుపకుండా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలిపింది. అందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 నుంచి వెనుకబడిన తరగతులకు 34 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పిస్తున్నారు. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2019 నుంచి సుప్రీంకోర్టు తీర్పులను సాకుగా చూపిస్తూ, మొత్తం నిలువు రిజర్వేషన్లు 50 శాతం మించవద్దనే నిబంధనతో 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించి బీసీ కోటా అమలుచేస్తున్నారు. ఫలితంగా గత పంచాయతీ ఎన్నికల్లో సుమారు వెయ్యికిపైగా సర్పంచ్ స్థానాలను బీసీలు కోల్పోయారు. మున్సిపాలిటీలు, గ్రేటర్ మున్సిపాలిటీల్లో మాత్రం బీసీ కోటా 34 శాతంగా అమలు జరుగుతుంది. అందుకు కారణం ఎస్సీ, ఎస్టీల జనాభా తక్కువగా ఉండి మొత్తం నిలువు రిజర్వేషన్లు 50 శాతానికి మించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో 1994 నుంచి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా అమలు చేయాలని అత్యంత వెనుకబడిన కులాలు డిమాండ్ చేస్తున్నాయి.

# అజీద్‌కు అక్కినేని ఎక్సలెన్స్ మీడియా అవార్డ్

నా గురువు షేక్ అబ్దుల్ అజీద్ గారికి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు !!! తురకవాడ కవితా సంపుటి ఒకటి చదివితే చాలు! అజీద్ ఎవరు? ఏమిటి? ఆయన ప్రస్థానం ఎలా మొదలైంది? తాను పుట్టి పెరిగిన సమాజం పట్ల ఒక జర్నలిస్టుగా, రచయితగా, కవిగా, సీనియర్ తెలుగు పత్రికా సంపాదకులుగా అనుభవం ఏమిటి? అభిప్రాయం ఎలా ఉంది? అర్థమవుతుంది.



మరోవైపు అజీద్ అంటే సీనియర్ జర్నలిస్టు పత్రికా సంపాదకులు తురకవాడ కవి అని తెలిసిన పత్రిక సాహిత్య రంగంలోని మిత్రులకు సున్నితమైన ఆయన వ్యక్తిత్వం, సునిశితమయిన పరిశీలన, తాను చేసే పని పట్ల నిబద్ధత, స్వీయ క్రమశిక్షణ, గమ్యాన్ని ఎంచుకోవడంలోనే కాదు నిత్య గమనశీలిగా తనను తాను సరైన తొవ్వలో పెట్టుకోవడం ఇటువంటి సవ్యసాచులకే చెల్లుతుంది. అడుగడుగునా తన (నేపథ్యం తెలిసి) విజయాలకు అడ్డుపడుతూ తొక్కేయాలని చూసిన వారిని కూడా చిరునవ్వుతో క్షమించగలిగే స్నేహశీలి. అందుకే తనను ఎంతమంది అణచివేయాలని చూసారో కాదు తాను ఎంతమందికి చేయూతనిచ్చానో మాత్రమే గుర్తుపెట్టుకున్నారు.

షరీఫా బీ, ఖాజా మొహియుద్దీన్ ల సంతానంగా ఉమ్మడి నల్గొండ జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో తొలి అడుగులు వేసిన అజీద్, అందరు యువకుల్లాగే హైదరాబాద్ మహానగరానికి చేరుకున్నారు. యవనంలో ఏమేమి కలలు గన్నారో నాకు తెలియదు గానీ బహుశా వాటన్నిటిని కష్టపడి ఇష్టపడి సాధించుకున్నారని మాత్రం రూఢిగా చెప్పగలను. ప్రస్తుతానికి వస్తే రేపు అనగా శనివారం సెప్టెంబర్ 28న, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ శృతిలయలు ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సిల్వెల్ కార్పొరేషన్, ఆదర్శ ఫౌండేషన్ సంస్థల సహకారంతో పద్మభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలలో భాగంగా "సిల్వెల్ శృతిలయలు అక్కినేని మీడియా ఎక్సలెన్సీ అవార్డు – 2024ను, శ్రీ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో అందుకోబోతున్నారు శుభాకాంక్షలు. మీ అందరికీ ఇదే ఆహ్వానంగా భావించి తప్పనిసరిగా హాజరుకావాలని కోరుకుంటున్నాను.

**మీ యోహాన్,సీనియర్ జర్నలిస్టు**

# నవరాత్రుల వేళ ఆయుధ పూజ ఎందుకు చేస్తారు?

**భక్తి**



హిందూ మత విశ్వాసాల ప్రకారం, మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అశ్విని మాసం శుక్ల పక్షంలో మహా నవమి అంటే తొమ్మిదో రోజున కచ్చితంగా ఆయుధాలను పూజిస్తారు. హిందూ మతంలో ఆయుధాల పూజకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. దసరా పండుగకు ఒకరోజు ముందు జరుపుకునే పూజలో ఆయుధాలను పూజిస్తారు. కొన్ని ప్రాంతాల్లో విజయదశమి రోజున ఆయుధాల పూజ చేస్తారు. పురాణాల ప్రకారం, పాండవులు కూడా తమ విజయాన్ని కోరుతూ ఆయుధాలకు పూజ చేశారు. ఈ నేపథ్యంలోనే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయుధ పూజలు చేస్తారని పండితులు చెబుతారు. ఈ సందర్భంగా ఆయుధ పూజలను మహా నవరాత్రుల్లోనే ఎందుకు చేస్తారు.. వాటి ప్రాముఖ్యత ఏంటనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...మహానవమి రోజున..

ప్రస్తుత టెక్నాలజీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక పనిలో బిజీగా ఉంటారు. అలాంటి వారు నవరాత్రులలో అన్ని రోజులూ పూజలు చేయలేనివారు చివరి మూడు రోజుల్లో దుర్గాదేవిని పూజిస్తే అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని దేవీ భాగవతంలో పేర్కొనబడింది. అందుకే సప్తమి, దుర్గాష్టమి, మహర్నవమి రోజులు త్రిమూర్త్యాత్మక దేవీ స్వరూపానికి నిదర్శనాలు. మహిషాసుర మర్దినిగా రాక్షసుడిని వధించి, విజయం సాధించిన స్ఫూర్తితో పూర్వం రాజులు ఈ శుభ ముహూర్తాన్నే దండయాత్రలకు ఎంచుకునే వారని పురాణాల్లో పేర్కొనబడింది. తెలుగు పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసంలో వచ్చే శుక్లపక్ష నవమిని మహానవమి అని పిలుస్తారు. దుర్గాష్టమి, విజయదశమిలాగే 'మహర్నవమి' కూడా దుర్గా మాతకు విశేషమైన రోజు.

నిమజ్జన వేడుకలు..నవరాత్రుల చివరి రోజున తొమ్మిది మంది కన్యా రూపాలు సంకేత పూర్వకంగా ప్రాతినిధ్యం వహించే శక్తి స్వరూపాలను ఆరాధిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో మహా నవమి రోజున బతుకమ్మ పూజ చేసి సరస్వతీ పూజ చేస్తారు. అనంతరం బతుకమ్మ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అంతేకాదు తెలుగు రాష్ట్రాల్లోనూ కొన్ని ప్రాంతాల్లో నిమజ్జన వేడుకలు నిర్వహిస్తారు. అన్నింటికంటే ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు...

**పనిముట్లకు ప్రత్యేక పూజలు..**

దక్షిణ భారతంలో ప్రధానంగా తెలుగు రాష్ట్రాలు, కర్నాటక, తమిళనాడులో ఆయుధ పూజను ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున తమ ఇంట్లో, దుకాణాల్లో, కార్యాలయాల్లో ఉండే పనిముట్లన్నింటికీ ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 11వ తేదీన శుక్రవారం నాడు ఆయుధ పూజ జరుపుకోనున్నారు.

**ఆయుధ పూజ ప్రాముఖ్యత..**

మరోవైపు తమ పూర్వీకులను పునీతులను చేయడానికి భగీరథుడు కఠోర తపస్సు చేసి గంగమ్మ తల్లిని నింగి నుంచి నేలకు రప్పించింది కూడా ఈరోజే. అందుకే నవరాత్రుల్లో మహానవమి అత్యంత ముఖ్యమైనదిగా పరిగణిస్తారు. ఆయుధ పూజ రోజున కార్మికులు, వాహనదారులు, కులవృత్తులవారు ఇతర రంగాల్లో పనిచేసే వారంతా తమ ఆయుధాలకు కచ్చితంగా పూజలు చేస్తారు. ఇలా పూజ చేయడం వల్ల తాము ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా సురక్షితంగా ఉంటామని, తాము చేపట్టబోయే ప్రతి పనిలోనూ విజయం సాధిస్తామని చాలా మంది నమ్ముతారు.

**సిద్ధిదాత్రీ పూజ..**

నవరాత్రుల్లో తొమ్మిదో రోజైన ఈ మహర్నవమి నాడు కొంతమంది ముక్తేశ్వరీ దేవిని పూజిస్తారు. దశ మహావిద్య పూజ, సప్తమాత్రిక, అష్టమాత్రిక పూజలు నిర్వహిస్తారు. నవదుర్గ శాక్తేయ సాంప్రదాయులు సిద్ధిధాత్రీ పూజ చేస్తారు. ఈ పండుగ పర్వదినాన పిండి వంటలతో ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఉత్తర భారతంలో మహా నవమి రోజున కన్య పూజలు నిర్వహిస్తారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్
శనివారం
28 । సెప్టెంబర్ । 2024



## అలలే నగలై..



పరవశింపజేసే ప్రకృతికి ఆలవాలం సాగర తీరం. కడలి ఒడిలో అంతెత్తున ఎగిసే అలలు.. తీరాన్ని చేరాలని ఉబలాటపడుతుంటాయి. తీరానికీ ఆరాటమే.. ఆ కెరటాలు తనను తాకాలని. తీరం దాటిన అలలు కొన్ని.. ఇప్పుడు ఫ్యాషన్ సంద్రంలో తుఫాను సృష్టిస్తున్నాయి. ఆభరణాల్లో కుదురుకున్న అలలు వేవ్ జువెలరీగా, ట్రైడల్ ఆభరణాలుగా ఆధునిక మగువల మనసు దోచేస్తున్నాయి.అతివల అలంకరణలో మొదటి స్థానంలో ఉండేవి ఆభరణాలే. సందర్భానికి, సమయానికి తగినట్టు నగలను ఎంచుకోవడంలోనూ వారికి వారే సాటి. ఎన్నిరకాల నగలున్నా ఎప్పుడూ కొత్త ట్రెండ్స్‌పైనే దృష్టిపెడుతుంది మహిళా లోకం. ఇలాంటివారిని మెప్పించడానికి ఎప్పటికప్పుడూ నయా ట్రెండ్స్ పుట్టుకొస్తుంటాయి. అలాంటివాటిలో ఒకటే వేవ్ జువెలరీ. సముద్ర అలలే ప్రధానంగా ఈ ఆభరణాలను తయారుచేస్తారు. నీలి రంగులో ఎగిసే అలల్ని బంధించి ఆభరణాల్లో పొదగడమే ఈ ఆభరణాల ప్రత్యేకత. ఎగిసే అలలు మొదలుకొని సముద్రతీరంలో కనిపించే ప్రతి అంశాన్ని ఆధారంగా చేసుకుని అచ్చంగా వాటిని పోలినట్లుగానే ఈ జువెలరీని తయారుచేస్తున్నారు డిజైనర్లు. నిజమైన అలలుగా కనిపించేందుకు ఈ ఆభరణాల తయారీలో ఎనామెల్, ఎపాక్సీలను వాడతారు. సహజత్వం ఉట్టిపడేందుకు నిజమైన ఇసుక, చిన్నచిన్న ఆల్చిప్పలు, గవ్వలను ఉపయోగిస్తున్నారు.

# ఈ లక్షణాలపై నిర్లక్ష్యం వద్దు!



ఆటల్లో అలసిపోవడం, నిద్రలేమి, ఇంటి వంటను ముట్టకపోవడం.. ఈ లక్షణాలన్నీ పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలియజేస్తాయి. వీటిని పట్టించుకోకుంటే తీవ్రమైన అనారోగ్యాలకు దారితీస్తాయి. అందుకే, ఈ కింది లక్షణాలు మీ పిల్లల్లో కనిపిస్తే వెంటనే జాగ్రత్తపడండి. వైద్య నిపుణులను సంప్రదించి.. సరైన చికిత్స చేయించండి.

**నిద్ర పోకుంటే..**

స్కూల్, ట్యూషన్, ఆటలు.. ఈ రోజుల్లో పిల్లలు రోజంతా తీరిక లేకుండా గడుపుతున్నారు. దాంతో శారీరకంగా, మానసికంగా త్వరగా అలసిపోతున్నారు. చాలా త్వరగానే నిద్రలోకి జారుకుంటారు. కనీసం ఎనిమిది గంటలైనా ప్రశాంతంగా నిద్రపోతారు. అలాకాకుండా.. మీ పిల్లలు రాత్రిపూట సరిగ్గా నిద్రపోవడం లేదంటే.. వారిలో ఏవో ఆరోగ్య సమస్యలు ఉన్నట్టే! నిద్రలేమి.. వారి మానసిక స్థితిని, మానసిక ప్రవర్తననూ ప్రభావితం చేస్తుంది. అందుకే, మీ పిల్లలు ప్రశాంతంగా నిద్రపోతున్నారా? లేదా? అన్నది గమనించండి. అంతేకాదు.. పీడకలలు, నిద్రలో ఉలిక్కిపడి లేవడాలు కూడా పిల్లల ఆరోగ్యం ప్రమాదంలో ఉన్నదని చెప్పే సంకేతాలే!

**అలసిపోతే అంతే!**

'శారీరక శ్రమ' అనేది పిల్లలపై అంతగా ప్రభావం చూపదు. రోజంతా ఉరుకులు, పరుగులతో ఆటల్లో మునిగి తేలినా.. వారిలో అలసట అస్సలు కనిపించదు. అలాకాకుండా, మీ పిల్లలు ఆటల్లో దిగిన అరగంటకే అలసిపోవడం.. ఒక్క ఫ్లోర్ మెట్లెక్కినా ఎగశ్వాస పీల్చుకోవడం వంటివి చేస్తే ఆలోచించాల్సిందే! ఇలా పిల్లలు అసాధారణంగా అలసిపోవడం.. ఓ అరుదైన అనారోగ్య లక్షణం. ఆస్తమా, హృదయ సంబంధ సమస్యలకు సంకేతం! రక్తహీనత, శ్వాసకోశ ఇబ్బందులున్నా.. ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి పిల్లలు ఆటల్లో ఎంతసేపటికి అలసిపోతున్నారు? ఎన్ని ఫ్లోర్లు ఎక్కి, దిగ గలుగుతున్నారు? అనే విషయాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

**అక్కడే పెరిగితే..**

పిల్లలు సన్నగా ఉన్నా.. బొద్దుగా ఉన్నా ఓకే! కానీ, కేవలం నడుము, పిరుదుల దగ్గరే ఎక్కువ లావుగా ఉంటే మాత్రం.. డేంజర్ బెల్స్ మోగుతున్నట్లే! పిల్లలు ఇలా ఉంటే.. రాబోయే రోజుల్లో వారు ఊబకాయం బారినపడే ప్రమాదం ఉంది. వారి ఎదుగుదలపైనా ఈ లక్షణం ప్రభావం చూపుతుంది. మధుమేహం, హృదయ సంబంధ వ్యాధులనూ సూచిస్తుంది. కాబట్టి మీ పిల్లలు నడుము భాగంలోనే ఎక్కువ లావుగా కనిపిస్తే.. ముందుజాగ్రత్త పడాల్సిందే!


**బయటి ఫుడ్డే బెస్ట్ అంటే..**

పిల్లలు ఇంటి ఆహారం కన్నా.. బయటి ఫుడ్డునే ఎక్కువ ఇష్టపడతారు. ఇది సహజమే! అయితే, అప్పుడప్పుడూ బయట తినడం సరే! కానీ, ఇంటి ఆహారాన్ని ఏమాత్రం ఇష్టపడకుండా, కేవలం బయటి ఆహారాన్ని మాత్రమే తింటున్నారంటే.. వారి మానసిక ఆరోగ్యంపై ఓ కన్నేయాల్సిందే! పోషకాహార లోపం, జీర్ణ సమస్యలు, భావోద్వేగాల సమస్యలు, మానసిక ఒత్తిడి వల్ల కొందరు పిల్లలు ఇంటి ఆహారాన్ని ఇష్టపడరు. కాబట్టి వారి ఆహారం విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి.





# అరటి ఆకులో అద్భుతాలు..




భారతీయుల ఆహారపు అలవాట్లే కాదు.. సంస్కృతీ సంప్రదాయాలు కూడా ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. తులసి, అరటి వంటి అనేక పెరటి మొక్కలు.. ఇంటింటా పూజలు అందుకుంటాయి. ఆరోగ్యాన్ని ప్రసాదించే దివ్యౌషధాలుగానూ ఉపయోగపడుతుంటాయి. ముఖ్యంగా.. అరటి ఆకులు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కల్పిస్తుంటాయి.

అరటి ఆకుల్లో భోజనం చేయడం మన సంప్రదాయం మాత్రమే కాదు.. ఆరోగ్యకరం కూడా! అరటి ఆకుల్లో ఉండే పాలీఫినాల్స్, విటమిన్ ఎ, విటమిన్ సి వంటి పోషకాలు శరీరానికి మేలుచేస్తాయి. వీటిపై భోజనం వడ్డించగానే.. ఈ పోషకాలు ఆహారంలోకి చేరతాయి. అరిటాకులు సహజసిద్ధమైన క్రిమిసంహారకాలుగా పనిచేస్తాయి. ఆహారంలోని హానికారక బ్యాక్టీరియాను నశింపజేస్తాయి. వంటకాల రుచిని పెంచుతాయి. అరిటాకుల్లో ఎసెన్షియల్ ఫైటో న్యూట్రియెంట్స్, మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం, సెలీనియం, ఫైబర్ వంటి పోషకాలతోపాటు మరెన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఇవి అనేక వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి. అరిటాకులు నేచురల్ డ్రెస్సింగ్‌గానూ ఉపయోగపడతాయి. బొబ్బలు, కాలిన గాయాలను మాన్పడంలో సాయపడతాయి. అరిటాకుపై కొబ్బరినూనె రాసి.. బొబ్బలపై ఉంచితే మంచి ఫలితం ఉంటుంది.

అరిటాకును కాల్చి తేనెతో కలిపి తీసుకుంటే.. ఎక్కిళ్లు ఇట్టే ఆగిపోతాయి అరిటాకులో ఉండే 'లిగ్నిన్'.. ముఖంపై చర్మం పొడిబారడం, కందిపోవడాన్ని తగ్గిస్తుంది. చర్మాన్ని తేమగా ఉంచడంతోపాటు అలర్జీలు, దద్దుర్లు మొదలైన వాటి నుంచి అరిటాకులు ఉపశమనం కలిగిస్తాయి. జీర్ణ లక్షణాలను మెరుగుపరచడం, అతిసారం, విరేచనాలను తగ్గించడంలో అరిటాకు ముందుంటుందని నేషనల్ లైబ్రరీ అఫ్ మెడిసిన్ చెబుతున్నది. అరిటాకుల్లో యాంటి ఆక్సిడెంట్లు అధికం. ఇవి శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, వైరల్ ఇన్ఫెక్షన్లను తగ్గించడానికీ సాయపడతాయి. అరిటాకుల్లో పుష్కలంగా లభించే ఐరన్.. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులను పెంచడానికి సహాయపడుతుంది. విటమిన్ బి6, పొటాషియం.. రక్తపోటును నియంత్రిస్తాయి.



## కంటి ఆరోగ్యాన్ని కాపాడే ఎరుపు రంగు ఆహారాల గురించి తెలుసా..!



చూడడానికి అందంగా ఆకర్షణగా కనిపించే దానిమ్మ, టమాటా వంటి వాటిలో ఎన్ని పోషకాలు దాగున్నాయో..తెలుసా. రెడ్ కలర్ ఫుడ్స్ అందంగా కనిపించడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి ఎరుపు రంగు ఆహారాలు మేలు చేస్తాయి...ఆరోగ్యకరమైన ఎరుపు రంగు ఆహారాలలో కూరగాయలు, పండ్లను గురించి అవి ఇచ్చే ఆరోగ్యం గురించి తెలుసుకుందాం.

**ఎరుపు రంగు ఆహారాలు ఏమిటి?**

ఎరుపు రంగు ఆహారాలు పండ్లు, కూరగాయలు ప్రధానంగా లైకోపీన్, ఆంథోసైనిన్‌లు, బీటాలైన్‌ల వంటి సమ్మేళనాల ఉనికి కారణంగా ఎరుపు వర్ణద్రవ్యాన్ని కలిగి ఉంటాయి. ఎర్రటి ఫుడ్స్‌లోని సమ్మేళనాలు శక్తివంతమైన రంగును కలిగి ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**1. గుండె ఆరోగ్యం**

రెడ్ ఫుడ్స్, ముఖ్యంగా టొమాటోలు, లైకోపీన్‌ను కలిగి ఉంటాయి, ఇది గుండె రక్షిత లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. లైకోపీన్ రక్తపోటును తగ్గిస్తుంది. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బయోసైన్స్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన 2021 అధ్యయనంలో పుచ్చకాయలో లభించే పొటాషియం, గుండె జబ్బులను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని తేల్చింది.

మంచి జీర్ణ ఆరోగ్యానికి వేసవిలో తీసుకోవాల్సిన డ్రింక్స్ ఇవే..

**2. క్యాన్సర్ నివారణ**

రెడ్ ఫుడ్స్‌లోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇవి రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్‌తో సహా కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని సమర్థవంతంగా తగ్గిస్తాయి.

**3. మెరుగైన దృష్టి**

స్ట్రాబెర్రీ, పుచ్చకాయ వంటి ఎర్రటి పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి కంటి ఆరోగ్యాన్ని పెంచుతాయి.

**4. రోగనిరోధక శక్తి పెరిగింది**

రెడ్ ఫుడ్స్‌లో విటమిన్ సి ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అవి శరీరానికి అంటువ్యాధులతో పాటు అనారోగ్యాలను కూడా దూరం చేస్తాయి.

**5. ఆరోగ్యకరమైన చర్మం**

రెడ్ ఫుడ్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి కూడా తోడ్పడతాయి.

**6. జీర్ణ ఆరోగ్యం**

రాస్ప్బెర్రీస్, చెర్రీస్ వంటి ఎర్రటి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవి జీర్ణక్రియకు సహాయపడతాయి.

**గమనిక:** పైన పేర్కొన్న వివరాలను ఆరోగ్య నిపుణులు అందించిన సమాచారం మేరకు ఇవ్వడం జరిగింది. దీనిని ధృవీకరించడం లేదు. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు పైన చెప్పిన సూచనలు పాటించాలి.


# మహిళా వైద్యులు



భారతదేశంలో మహిళా వైద్యులు పెరుగుతున్నారు. మునుపటి కన్నా ఎక్కువ సంఖ్యలో డాక్టరమ్మలు.. పట్టాలు అందుకుంటున్నారు. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇటీవలి సర్వేలో తేల్చింది. ఈ దశాబ్దకాలంలో వైద్యవిద్యను అభ్యసించిన పురుషులు, మహిళల సంఖ్యను వెల్లడించింది. 2020 %-% 21లో ప్రతి వందమంది పురుషులకు వందమంది మహిళలు వైద్య కళాశాలల్లో చేరారట. అదే.. 2011-12లో 100 మంది పురుషులకు కేవలం 88 మంది మహిళలే ఉండేవారట. కార్డియాలజీ విభాగంలో 2012-13లో 312 మంది పురుష డాక్టర్లు ఉండగా.. కేవలం ఏడుగురు మాత్రమే మహిళా వైద్యులు ఉండేవారు.కానీ, 2020-21కి వచ్చేసరికి మహిళల సంఖ్య 78కి పెరిగింది. ఆంకాలజీలోనూ 2012-13లో 95 మంది పురుషులకుగాను 29 మంది మహిళా వైద్యులు ఉండేవారు. 2020-21లో వారిసంఖ్య 116కు చేరింది. ఇక న్యూరాలజీ విభాగానికి వస్తే.. 2012-13లో 118 మంది పురుష వైద్యులు ఉండగా.. కేవలం తొమ్మిది మంది మహిళలు మాత్రమే ఇక్కడ విధులు నిర్వహించేవారు. 2020-21లో ఈ సంఖ్య 78కి చేరింది. అయితే, చదువు పూర్తిచేసుకున్న మహిళలకు వృత్తిపరమైన అన్ని అర్హతలు ఉన్నప్పటికీ.. కుటుంబం, మాతృత్వ బాధ్యతలతోపాటు ఇతర కారణాల వల్ల వృత్తి జీవితాల్లో స్థిరపడలేకపోతున్నారట. ఏది ఏమైనప్పటికీ.. రాబోయే దశాబ్దంలో భారత వైద్యుల్లో దాదాపు సగంమంది మహిళలే ఉండబోతున్నారని ఈ సర్వే చెబుతున్నది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 | హైదరాబాద్
శనివారం
28 । సెప్టెంబర్ । 2024






## కస్టమర్లకు మెరుగైన సేవల కోసం ఓలా ఎలక్ట్రిక్ 'హైపర్ సర్వీస్ క్యాంపెయిన్'




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. తన కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ముందుకు వచ్చింది. అందుకోసం దేశవ్యాప్తంగా హైపర్ సర్వీస్ క్యాంపెయిన్ ప్రారంభిస్తున్నట్లు శుక్రవారం తెలిపింది. ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ల యజమానుల నుంచి భారీగా ఫిర్యాదులు వెల్లువెత్తడంతో.. ఓలా ఎలక్ట్రిక్ 'సర్వీస్ క్యాంపెయిన్' పేరుతో సొంత సర్వీస్ సెంటర్లు వెయ్యికి పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో 500 ఓలా ఎలక్ట్రిక్ సర్వీస్ సెంటర్లు ఉన్నాయి. హైపర్ సర్వీస్ క్యాంపెయిన్‌లో భాగంగా డిసెంబర్ కల్లా వాటిని రెట్టింపు చేయాలని యోచిస్తున్నది. మరోవైపు, నెట్ వర్క్ ప్రోగ్రామ్ కింద లక్ష మంది థర్డ్ పార్టీ మెకానిక్‌లకు ట్రైనింగ్ ఇవ్వనున్నది. ఎలక్ట్రిక్ వాహనాల వాడకం, వాటి మరమ్మతులకు ప్రతి మెకానిక్ సిద్ధం కావాలన్న ఆలోచనతోనే తామీ నిర్ణయం తీసుకున్నామని ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది.వచ్చేనెల 10 నుంచి దశలవారీగా 'క్విక్ సర్వీస్ గ్యారంటీ' అమలు చేస్తామని ఓలా ఎలక్ట్రిక్ పేర్కొంది. అందులో భాగంగా ఒక రోజు కంటే ఎక్కువగా బైక్ లేదా స్కూటర్ సర్వీసింగ్ టైం పడితే.. కస్టమర్ల వెసులుబాటు కోసం ఓలా ఎస్1 స్కూటర్ ఇవ్వనున్నది. దీంతోపాటు ఓలా కేర్ం సబ్ స్క్రైబర్లు ఉచితంగా ఓలా క్యాబ్ కూపన్లు పొందొచ్చునని పేర్కొంది. ఈ సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ ఎండీ భవిష్ అగర్వాల్ స్పందిస్తూ.. 'దేశంలో మాకు 800 సేల్స్ స్టోర్లు ఉన్నాయి. కానీ 500 సర్వీస్ సెంటర్లు మాత్రమే ఉన్నాయి.

## మోదీ సర్కారు విఫలం.. మేక్ ఇన్ ఇండియా ఎక్కడ?




**న్యూఢిల్లీ- నవభూమి::** 'మేక్ ఇన్ ఇండియా' అంటూ మోదీ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తెచ్చిన కార్యక్రమం.. దేశీయ తయారీ రంగంలో ఏమాత్రం ఉత్సాహాన్ని నింపలేకపోయింది. 10 ఏండ్లపాటు ప్రచారం చేసినా.. ఫలితం శూన్యం. మోదీ హయాం కంటే జీడీపీలో తయారీ రంగం వాటా అంతకుముందే బాగుండటం గమనార్హం. 2014 మే నుంచి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా ఉంటున్న విషయం తెలిసిందే. 2030 నాటికి దేశ జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని తీసుకొచ్చారు.

అయితే గత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఇది 15.9 శాతంగానే ఉన్నది. కానీ 2013-14లో 16.7 శాతంగా ఉండటం విశేషం. దీంతో తమ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి ఇంకా సమయం ఉందని, పడుతుందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన డీపీఐఐటీ కార్యదర్శి అమర్‌దీప్ సింగ్ భాటియా అంటున్నారు. పెట్టుబడులు, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో మరింత మెరుగైన ఫలితాల్ని సాధించాల్సి ఉందని ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. ఆ దిశగానే ప్రభుత్వం దృష్టి పెట్టిందని కూడా వివరించారు. పీఎం గతి శక్తి స్కీంతో రవాణా ఖర్చుల భారాన్ని పరిశ్రమపై తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. అయితే గత ప్రభుత్వాలతో పోల్చితే నిధుల కేటాయింపులపరంగా, రాయితీలు-ప్రోత్సాహకాలపరంగా తయారీ రంగానికి పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించినా.. ఆచరణలో అది కనిపించట్లేదన్న విమర్శలు ఇప్పుడు వినిపిస్తున్నాయి.

# నార్సింగిలో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

## సందడి చేసిన సినీనటి సంయుక్త మీనన్









**హైదరాబాద్ -నవభూమి:** హైదరాబాదు నగరంలోని నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ 21వ స్టోర్ ను సినీ నటి సంయుక్త మీనన్ శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి సంయుక్త మినన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు. ఈ స్టోర్ ను నార్సింగి లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త మీనన్ షాపింగ్ మాల్ లోని పట్టు, ఫాన్సీ సెక్షన్లు ఎత్నిక్ వెర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి. ఎన్. మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 21 స్టోర్ లు ప్రారంభించాం అని అన్నారు. ఈ ఆదివారం రోజు హైదరాబాద్ నగరంలో మణికొండ లో ప్రారంభించబోతున్నాం, త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాంఅని చెప్పారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్ పాల్గొన్నారు. తొలుత అందాల తార సినీనటి సంయుక్త మీనన్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా సంయుక్త మీనన్ అభిమానులను చూసి సందడి చేసింది.

## పబ్లిక్, ఆప్షనల్ హాలీడేస్ జాబితా ఇదే




**న్యూఢిల్లీ- నవభూమి:** వచ్చే ఏడాది సెలవులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం క్యాలెండర్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వ శాఖలకు ఈ క్యాలండర్ వర్తిస్తోంది. గెజిటెడ్ సెలవులు తప్పనిసరిగా తీసుకుంటారు. పరిమిత లీవ్స్‌లలో కొన్ని రూల్స్ ఉంటాయి. సంస్థ, రాష్ట్రాల వారీగా ఆయా సెలవులు మారుతుంటాయి. సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ 17 గెజిటెడ్ 34 ఆప్షనల్ సెలవులను ప్రకటించింది. ఈ మేరకు సర్క్యులర్ జారీచేసింది. జనవరిలో 26 రిపబ్లిక్ డే, ఫిబ్రవరి 26 మహా శివరాత్రి, మార్చి 14 హెూళీ, మార్చి 31 ఈద్ ఉల్ ఫితర్, ఏప్రిల్ 10 మహావీర్ జయంతి, 18 గుడ్ ఫ్రై డే, మే 12 బుద్ధ పౌర్ణిమ, జూన్ 7 బక్రీద్, జూలై 6 మొహర్రం, ఆగస్ట్ 15 స్వాతంత్ర దినోత్సవం, ఆగస్ట్ 16 జన్మాష్టమి, సెప్టెంబర్ 5 మిలాద్ ఉన్ నబీ, అక్టోబర్ 2 దసరా, 20 దీపావళి, నవంబర్ 5 గురునానక్ జయంతి, డిసెంబర్ 25 క్రిస్మస్

ఆప్షనల్ హాలీడేస్..జనవరి 1 న్యూ ఇయర్, 14 సంక్రాంతి, 16 గురు గోవింద్ సింగ్ జయంతి, ఫిబ్రవరి 2 వసంత పంచమి, 12 గురు రవీదాస్ జయంతి, 19 శివాజీ జయంతి, 23 స్వామి దయానంద స్వామి జయంతి, మార్చి 13 హెూలి, 14 డోలియాత్ర, ఏప్రిల్ 16 శ్రీరామ నవమి, ఆగస్ట్ 15 జన్మాష్టమి, 27 వినాయక చవితి, సెప్టెంబర్ 5 ఓనం, 29 దసరా (సప్తమి), 30 దసరా (మహాష్టమి), అక్టోబర్ 1- దసరా (మహానవమి) 7 మహర్షి వాల్మీకి జయంతి, 10- కరక చతుర్థి, 20- నరక చతుర్థి, 22-గోవర్ధన్ పూజ, 23- భాయ్ దూజ్, 28-ప్రతిహార షష్టి, నవంబర్ 24 గురుటేక్ బహదూర్ షహీద్, డిసెంబర్ 24 క్రిస్మస్ పండగలకు ఆప్షనల్ హాలీడేస్ ఉన్నాయి.

## ఈ లావాదేవీలకు ఈ నెల 30 చివరి తేదీ.. లేదంటే మీకే నష్టం..

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో ప్రతి నెల ఆర్థిక లావాదేవీలు, బ్యాంకుల క్రెడిట్ కార్డు చెల్లింపులు, నిబంధనల మార్పు వంటి అంశాలు అనేకం ఉంటాయి. ఈ క్రమంలోనే ఆదాయపు పన్ను శాఖ సెప్టెంబర్ 2024కి సంబంధించిన కీలక గడువులు ఈనెల 30తో పూర్తి కానున్నాయి. అయితే కొత్తగా ఎలాంటి నిబంధల గడువు ముగియనుంది. ఏ స్కీమ్స్ గడువు పూర్తి కానుందనే వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

ఇండియన్ బ్యాంక్ ప్రస్తుతం ఈ నెలలో ప్రత్యేక వడ్డీ రేట్లను అందిస్తుంది. ఈ వడ్డీ రేట్లు ఈనెల చివరి వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. వాటిలో 300 రోజులలో సాధారణ ప్రజలకు 7.05%, సీనియర్‌లకు 7.55%, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు 7.80% వడ్డీ రేట్లను అందిస్తున్నారు. ఇక 400 రోజుల పాటు %ఖీణ%లో సాధారణ ప్రజలకు 7.25%, సీనియర్‌లకు 7.75%, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు 8.00% వడ్డీ రేట్లను అందిస్తున్నారు. వీటి చివరి తేదీ సెప్టెంబర్ 30, 2024. అంతకుముందు తేదీ జూన్ 30, 2024.

ఇక బ్యాంక్ 300 రోజులు, 375 రోజులు, 444 రోజుల ప్రత్యేక కాలపరిమితి ఉత్సవ్ %ఖీణ%లను అందిస్తున్నారు. సాధారణ పౌరులకు 300 రోజులలో మెచ్యూర్ అయ్యే ఉత్సవ్ లపై బ్యాంక్ 7.05% అందిస్తుంది. దీనిలో సీనియర్ సిటిజన్లు 7.55% పొందుతారు. ఇక 375 రోజులలో మెచ్యూర్ అయ్యే ఉత్సవ్ %ఖీణ%లపై 7.15% వడ్డీ రేటును అందిస్తుండగా, సీనియర్ సిటిజన్లు 7.65% పొందుతారు. వీటి గడువు జూన్ 30 వరకు ఉండగా, ఇటీవల సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు.

ఫైనాన్షియల్ డెడ్ లైన్

మరోవైపు ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194-%×ూ% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్ కమ్ స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024

ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194-%×దీ% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024

ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194% కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024

ఆగస్టు, 2024 నెలలో సెక్షన్ 194 (నిర్దిష్ట వ్యక్తి ద్వారా) కింద మినహాయించబడిన పన్నుకు సంబంధించి చలాన్-కమ్-స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ సెప్టెంబర్ 30, 2024

కార్పొరేట్ అసెస్సీ లేదా నాన్ కార్పొరేట్ మదింపుదారుల విషయంలో 2024-25 అసెస్‌మెంట్ సంవత్సరానికి సెక్షన్ 44%ూదీ% కింద ఆడిట్ నివేదికను దాఖలు చేయడానికి కూడా గడువు తేదీ ఈ నెలనే లాస్ట్

గత సంవత్సరం ఆదాయాన్ని వచ్చే ఏడాది లేదా భవిష్యత్తులో వర్తింపజేయడానికి సెక్షన్ 11(1)కి వివరణ కింద అందుబాటులో ఉన్న ఎంపికను అమలు చేయడానికి ఫారమ్ 9%ూ%లో దరఖాస్తు ఈ నెలలోనే సమర్పించాలి సెక్షన్ 10(21) లేదా సెక్షన్ 11(1) (నవంబర్ 30, 2024లోపు రిటర్న్ చెల్లించాల్సి ఉంటే) భవిష్యత్తులో దరఖాస్తు కోసం ఆదాయాన్ని సేకరించేందుకు ఫారమ్ 10లోని స్టేట్‌మెంట్ ప్రకారం ట్రస్టులు, సంస్థలు, విశ్వవిద్యాలయాలు లేదా ఆసుపత్రులు ఫారమ్ 10%దీ/10దీదీ%లో ఆడిట్ నివేదికను ఈనెలలోనే అందించాలి.

## వరుసగా మూడో రోజు బంగారం 'ధగధగ'..

# రూ.లక్ష దిశగా వెండి ధరలు




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ధగధగ మెరుస్తున్నాయి. ఫెస్టివల్ సీజన్, పెండ్లిండ్ల నేపథ్యంలో గిరాకీ పెరగడంతో బంగారానికి రెక్కలొచ్చాయి. వరుసగా మూడో రోజు దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.50 పెరిగింది. తద్వారా బంగారం ధర రూ.78,300లకు చేరుకున్నదని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ తెలిపింది. గురువారం పది గ్రాముల బంగారం (24 క్యారట్లు) ధర రూ.78,250 పలికిన సంగతి తెలిసిందే.

ఇక కిలో వెండి ధర సైతం రూ.500 వృద్ధి చెంది రూ.94,500లకు చేరింది. గురువారం కిలో వెండి ధర రూ.94 వేల వద్ద స్థిర పడింది. గ్లోబల్ మార్కెట్లతోపాటు పండుగలు, పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో జ్యువెల్లరీ ఆభరణాల కోసం కస్టమర్ల నుంచి గిరాకీ పెరిగిందని రిటైల్ ట్రేడర్లు చెబుతున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వు కీలక వడ్డీరేట్లు తగ్గించడం వల్లే బులియన్ మార్కెట్లో బంగారం ధరలకు రెక్కలొచ్చాయని చెబుతున్నారు. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో 24 క్యారట్ల బంగారం అక్టోబర్ డెలివరీ తులం ధర రూ.181 తగ్గి రూ.75,206 వద్ద స్థిర పడింది. కిలో వెండి కాంట్రాక్ట్స్ డిసెంబర్ డెలివరీ ధర రూ.142 పతనమై రూ.95,522 వద్ద ముగిసింది. మరోవైపు, గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 0.29 శాతం తగ్గి 2687.20 డాలర్లు పలికింది. యూఎస్ డేటా మెరుగ్గా ఉండటంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇచ్చారని విశ్లేషకులు చెప్పారు. ఔన్స్ వెండి ధర 0.36 శాతం పతనమై 32.33 డాలర్లకు చేరుకున్నది.

## కార్యాలయ స్థలాలకు భారీ డిమాండ్

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని ఆరు ప్రధాన నగరాల్లో కార్యాలయ స్థలాలకు డిమాండ్ జూలై-సెప్టెంబరు త్రైమాసికంలో 31 శాతం పెరిగినట్టు కోలియెర్స్ ఇండియా తాజా నివేదికలో తెలిపింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే కార్యాలయ స్థలాల లీజింగ్ 1.32 కోట్ల చదరపు అడుగుల నుంచి 1.73 కోట్ల చదరపు అడుగులకు పెరిగినట్టు తెలియచేసింది.

హైదరాబాద్ జోరు: కార్యాలయ స్థలాల డిమాండ్‌లో బెంగళూరు, హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచాయి. మూడో త్రైమాసికంలో లీజుకి తీసుకున్న కార్యాలయ స్థలాల్లో సగం పైగా వాటా ఈ రెండు నగరాలదే. బెంగళూరులో చారిత్రక గరిష్ఠ స్థాయిలో 63 లక్షల చదరపు అడుగుల స్థలం అమ్ముడుపోయింది. 29 లక్షల చదరపు అడుగులతో హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. గత ఏడాది ఇదే కాలంలో లీజుకి తీసుకున్న 25 లక్షల చదరపు అడుగులతో పోల్చితే డిమాండ్ 16 శాతం పెరిగింది.

అయితే ఇళ్ల డిమాండ్ మాత్రం 22క్షీణించి 16,735 యూనిట్ల నుంచి 12,735 యూనిట్లకు తగ్గింది. కాగా దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో జూలై-సెప్టెంబరు త్రైమాసికంలో ఇళ్ల అమ్మకాలు 11 శాతం క్షీణించాయి. ఇళ్ల ధర మాత్రం 23 శాతం పెరిగింది.

## పండుగ సీజన్.. 78 వేలకు బంగారం మరో రూ.400 పెరిగిన తులం విలువ



**న్యూఢిల్లీ- నవభూమి::** బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు ఎన్నడు లేని గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో దేశీయంగా వరుసగా రెండోరోజూ రూ.78 వేల మార్క్‌ను అధిగమించాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం పుత్తడి ధర రూ.400 ఎగబాకి రూ.78,250 పలికింది. పండుగ సీజన్ కూడా తొడవడంతోపాటు గ్లోబల్ మార్కెట్లో ధరలు పుంజుకోవడం వల్లనే ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది.

బుధవారం గోల్డ్ ధర రూ.77,850 పలికింది. బంగారంతోపాటు వెండి ధరలు మరింత అధికమయ్యాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి మద్దతు లభించడంతో కిలో వెండి రూ.1,000 అధికమై రూ. 94 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.77,020 వద్ద కొనసాగుతుండగా, 22 క్యారెట్ ధర రూ.70,600 వద్ద ఉన్నది. కిలో వెండి ధర రూ.1,01,000కి చేరుకున్నది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెటైన కోమెక్స్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,701.20 డాలర్లకు చేరుకోగా, వెండి 32.86 డాలర్ల వద్ద ఉన్నది. ద్రవ్యోల్బణం కట్టడి చేయడానికి ఇప్పటి వరకు వడ్డీరేట్లను పెంచుకుంటూ పోయిన పలు సెంట్రల్ బ్యాంక్‌లు ప్రస్తుతం వడ్డీరేట్లలో కోతలు పెడుతుండటం, దీనికి తోడు పశ్చిమాసియా దేశాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం కూడా పసిడికి డిమాండ్ నెలకొన్నదని బులియన్ వర్తకులు వెల్లడించాయి. రూపాయితో పోలిస్తే డాలర్ విలువ క్రమంగా పడిపోతుండటం కూడా మరో కారణమన్నారు.

**దీపావళి వరకు ఇదే స్థాయిలో..**


ప్రస్తుతం రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు దీపావళి నాటికి 76-78 వేల స్థాయిలోనే ఉండనున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ కమోడిటీ హెడ్ అనూజ్ గుప్తా తెలిపారు. ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించినప్పటీ నుంచి పుత్తడి ధర దూసుకుపోతున్నదన్నారు. అయినప్పటికీ ఈ ఏడాది బంగారం ధరలు 27 శాతం వరకు పెరగడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయన్నారు. అలాగే వెండి రూ.92-95 వేల స్థాయి లో ఉంటుందని అంచనావేస్తున్నారు.

## ఢిల్లీలో 'డబ్ల్యూటీఎస్ఏ-2024' సదస్సు



**హైదరాబాద్-నవభూమి:** ఢిల్లీ మరో అంతర్జాతీయ సదస్సుకు వేదికవుతోంది. వచ్చే నెల 14-24 తేదీల మధ్య 'వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ (డబ్ల్యూటీఎసఏ-2024) సదస్సు ఢిల్లీలో జరగనుంది. దీనికి సంబంధించి టెలికాం శాఖ (డీఓటీ) గురువారం ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (బెంగళూరు), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (హైదరాబాద్)లతో సన్నాహక కార్యక్రమాలు నిర్వహించింది. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ చరిత్రలో ఈ సదస్సు మన దేశంలో జరగడం ఇదే మొదటిసారి.

## సీన్ రివర్స్.. హైదరాబాద్‌లో హౌసింగ్ ఆగమాగం



**న్యూఢిల్లీ-నవభూమి:** నిన్న ప్రాప్‌ఈక్విటీ.. నేడు అనరాక్.. రేపు ???. నివేదిక ఏదైనా.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో మందగమనం మాత్రం నిజమేనని తేలుస్తున్నాయి. ఏడాది కిందటిదాకా దేశీయ రియల్ ఎస్టేట్‌ను శాసించిన హైదరాబాద్‌లో ఇప్పుడు ఇండ్ల గిరాకీ అంతంతమాత్రం అన్నట్టుగా తయారైంది మరి. అవును.. హైదరాబాద్‌లో ఇండ్లంటే హాట్‌కేకులే. అంతా ఎగబడి కొనేస్తారు. అయితే ఇదంతా గతం. ఇప్పుడు సీన్ రివర్సైంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ అనరాక్ తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఇందుకు అద్దం పడుతున్నాయి.

కానరాని డిమాండ్

ఇండ్ల అమ్మకాల్లో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలను దాటేసి వృద్ధిపథంలో పరుగులు పెట్టిన హైదరాబాద్‌లో ప్రస్తుతం ఆ స్థాయి డిమాండే కనిపించడం లేదు. దేశీయ ప్రధాన నగరాల మాటెలా ఉన్నా.. హైదరాబాద్ రియల్టీ మాత్రం ఎప్పుడూ జోష్‌తోనే ఉండేది. కానీ ఇప్పుడు క్షీణతలో ముందుంటున్నది. నాడు మార్కెట్ పరిస్థితులతో నిమిత్తం లేకుండా హైదరాబాద్‌లో ఇండ్ల కొనుగోళ్లు భారీగా జరిగితే.. నేడు తగ్గుతున్నట్టు స్పష్టంగా తెలుస్తున్నది. గత పదేండ్లలో నిర్మాణ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిన విషయం తెలిసిందే. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అవలంభించిన విధానాలూ కలిసొచ్చాయి. హౌసింగ్ మార్కెట్ విపరీతం గా పెరిగిపోయింది. అయితే ప్రభుత్వం మారడంతో మార్కెట్‌లో నిస్తేజం ఆవరించింది. హైడ్రా కూల్చివేతలతో ఇది పతాక స్థాయికి చేరిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

కోల్‌కతా తర్వాత..

హైదరాబాద్‌సహా టాప్-7 నగరాల రియల్టీపై గురువారం అనరాక్ ఓ డాటాను విడుదల చేసింది. ఇందులో ఈ జూలై-సెప్టెంబర్‌లో గృహ విక్రయాలు గతంతో పోల్చితే 22 శాతం పడిపోయినట్టు తేల్చింది. కోల్‌కతా (25 శాతం) తర్వాత ఇదే అత్యధికం. పోయినసారి 16,375 యూనిట్ల అమ్మకాలు జరిగితే.. ఈసారి అవి 12,735 యూనిట్లుగానే ఉన్నాయన్నది.





## ఐఎండీ రెయిన్ అలర్ట్.. ఈ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**న్యూఢిల్లీ–నవభూమి:** బంగాళా ఖాతంలో ఏర్పడుతున్న వాయుగుండం వల్ల వచ్చే 12 గంటల్లో మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్( తెలిపింది. ఇది దేశవ్యాప్తంగా ప్రభా వితం చేస్తుందని వెల్లడించింది. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీతో సహా 8 రాష్ట్రాల్లో భారీ నుంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో ఏడు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఛాన్స్ ఉండగా, మరో 9 రాష్ట్రాల్లో సాధారణ వర్షం కురిసే అవకాశం ఉంది. కొంద ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయని వెదర్ రిపోర్ట్ అంచనా వేసింది.వాతావరణ శాఖ ప్రకారం నేడు గుజరాత్, సబ్–హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, కొంకణ్, గోవా, సెంట్రల్ మహారాష్ట్ర, ఉత్తరాఖండ్‌లలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెదర్ రిపోర్ట్ తెలిపింది. మరోవైపు అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ మధ్యప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, జార?ండ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి.ఇది కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, కోస్టల్ కర్ణాటక, పంజాబ్, ఉత్తర హర్యానా, తూర్పు రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ, ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెదర్ రిపోర్ట్ అంచనా వేసింది. జమ్మూ కశ్మీర్, లడఖ్, ఢిల్లీ, కేరళ, లక్షద్వీప్‌లలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ తెలిపింది.



## నో ఎంట్రీ.. రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశం లేదు..




**బెంగళూరు: నవభూమి:** రాష్ట్రం కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కేసులకు సంబంధించి సీబీఐ( నేరుగా విచారణ జరిపే ప్రక్రియకు చెక్ పెట్టేలా తీర్మానించింది. గురువారం సీఎం సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో 28 అంశాలు కేబినెట్ ముందు ప్రస్తావనకు రాగా రెండింటిని పెండింగ్‌లో పెట్టారు. మిగిలిన 26 అంశాలకు మంత్రివర్గం తీర్మానించింది. అందులో ప్రధానంగా క్రిమినల్ కేసులకు సంబంధించి సీబీఐ విచారణకు అంగీకరించేలా ఢిల్లీ పోలీసులు స్థాపించిన 1946 సెక్షన్ 6 ప్రకారం గెజిట్‌ను రద్దు చేస్తున్నట్లు శాసనసభ, న్యాయ వ్యవహారాలశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ మీడియాకు వెల్లడించారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం కేంద్ర దర్యాప్తు సీబీఐ తమ అధికార పరిధిలో విచారణ జరిపేందుకు సంబంధిత రాష్ట్రాల నుంచి అనుమతులు పొందాల్సి ఉం టుంది.

సీబీఐ లేదా కేంద్ర దర్యాప్తు సంస్థలు కార్యాచరణ జరిపేవేళ వివేచనతో వ్యవహరించడం లేదనే కారణంతోనే రాష్ట్రంలో ఇకపై నేరుగా సీబీఐ విచారణ జరిపే విధానాన్ని రద్దు చేశామన్నారు. సీబీఐ పరిధిలో ఉండే అన్ని కేసులకు చార్జ్‌షీట్‌లు సమర్పించడం లేదని, కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని, కొన్నింటికి సంస్థ దారి తప్పేలా వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ దారి తప్పేలా వ్యవహరిస్తున్నందున గెజిట్‌ను వాపసు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. ప్రతి కేసును పరిశీలించాకనే సీబీఐ దర్యాప్తుకు అప్పగించేలా తీర్మానిస్తామని హెచ్‌కే పాటిల్ తెలిపారు. ముడా ఇంటి స్థలాల వివాదంలో ముఖ్యమంత్రి ఎదుర్కొంటున్న కేసులకు, కేబినెట్ తీర్మానానికి ఎటువంటి సంబంధం లేదన్నారు.

కేబినెట్ ముందుకు రావాల్సిందే...

ఇటీవల గవర్నర్ పలు వివాదాలకు సంబంధించి లేఖలు రాస్తున్నారని, పదే పదే సమాచారం కోరుతూ ఒత్తిడి తీసుకొస్తున్నారని ఇకపై గవర్నర్ కోరిన ప్రతి లేఖకు సమాధానం కేబినెట్ ముందుకు రావాల్సిందేనని తీర్మానించామన్నారు. నెల రోజుల వ్యవధిలో గవర్నర్ పలు అంశాలపై వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖలు రాశారన్నారు. వాటిని కేబినెట్ ముందుకు రాకుండానే పంపేందుకు వీలు లేదని చీఫ్ సెక్రటరీకి సూచిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.

**గవర్నర్‌తో మరింత దూరం..**

రాష్ట్ర ప్రభుత్వం, రాజ్‌భవన్‌ల మధ్య దూరం పెరుగుతోంది. ఇటీవలే వైస్‌చాన్స్‌లర్ల నియామక ప్రక్రియను ప్రభుత్వమే కొనసాగించేలా తీర్మానించారు. కొన్నేళ్లకాలంగా ప్రభుత్వ యూనివర్సిటీలకు గవర్నర్ చాన్స్‌లర్‌గా వ్యవహరించే విధానం ఉంది. వైస్‌చాన్స్‌లర్‌లను ఆయనే నియమిస్తారు. కానీ నేరుగా రాష్ట్రప్రభుత్వమే నియమించేలా తీర్మానించారు. తాజాగా కేబినెట్‌లోనూ గవర్నర్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి వివిధ అంశాలు, పెండింగ్ కేసులు, ఆరోపణలకు సంబంధించి సమాచారం కోరుతూ రాస్తున్న లేఖలకు చెక్ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

సాధారణంగా గవర్నర్ లేఖ పంపితే ప్రభుత్వ ప్రధానకార్యదర్శి బదులిచ్చేవారు. కానీ ఇకపై కేబినెట్‌లో చర్చ జరిగిన తర్వాతే గవర్నర్‌కు సమాధానం పంపాలని తీర్మానించారు. అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాజ్‌భవన్‌తో ప్రభుత్వం ఎటువంటి పరిస్థితులకైనా సై అనేలా సిద్ధమైంది. సీబీఐ దర్యాప్తును రాష్ట్రంలో నేరుగా కొనసాగించరాదనేలా పశ్చిమబెంగాల్, తమిళనాడు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాయి. తాజాగా రాష్ట్రం కూడా జాబితాలో చేరింది.

## గుండెల్లో గుడి కట్టుకున్న అభిమానం

**బెంగళూరు–నవభూమి:** తన అభిమాన నటుడికి గుడి కట్టించాడు ఆ అభిమాని. హావేరి జిల్లా యలగచ్చ గ్రామంలో దివంగత పునీత్‌రాజ్‌కుమార్ పేరిట నిర్మించిన ఆలయాన్ని అశ్విని పునీత్ రాజ్‌కుమార్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. సినీ రంగంలో ఎంతో పేరొంది కర్ణాటక రత్నగా పేరొందిన పునీత్‌రాజ్‌కుమార్‌కు రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. పునీత్ ఆకస్మిక మరణంతో ఎందరో అభిమానులు గుండెలు పగిలిన సంగతి తెలిసిందే. అప్పుకు రాష్ట్రంలో అభిమానులకు తావులదు. యలగచ్చ గ్రామానికి చెందిన ప్రకాశ్ తన ఇంటి సొంతస్థలంలోనే నటుడు పునీత్ రాజ్‌కుమార్‌కు ఆలయాన్ని నిర్మించారు. గురువారం ఆరు అడుగుల పునీత్ విగ్రహాన్ని ఆయన భార్య అశ్విని లాంఛనంగా ఆవిష్కరించారు. తొలుత ఆమె ఉడచ్చమ్మ దేవి ఆలయాన్ని దర్శించుకున్నారు. అశ్వినికి గ్రామస్తులు ఆత్మీయంగా పూర్ణకుంభాలతో స్వాగతించారు. పునీత్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆమె భావోద్వేగానికి గురయ్యారు. అభిమాని ప్రకాశ్ కుమార్తెకు ఆపేక్షా అని నామకరణం చేశారు.

అభిమానులే నటులకు దేవుళ్లతో సమానమని అశ్విని అభిప్రాయపడ్డారు. ఇన్నేళ్లయినా పునీత్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న అభిమానులను తాను మరువలేనని, వారి రుణం తీర్చుకోలేదని పేర్కొంటూ కన్నీళ్లు పెట్టారు. కాగా ప్రకాశ్ మాట్లాడుతూ 8 నెలలుగా పునీత్ ఆలయ నిర్మాణం కోసం పాదరక్షలు ధరించలేదన్నారు. గురువారం ఆలయం ప్రారంభం కావడంతో వేసుకుంటున్నట్టు తెలిపారు. పెద్దసంఖ్యలో అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆవు నెయ్యి–అసలు వాస్తవాలు.. తట్టుకోవడం కష్టమే.. !



**తిరుమల– నవభూమి:** తిరుమల శ్రీవారి లడ్డు విషయంలో గడిచిన వారం రోజులుగా తీవ్ర వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే దీనికి కారణాలు ఏంటి? ఎలా? అనేది ఇప్పటికి అంతుచిక్కలేదు. ఉద్దేశపూర్వకంగానే ఇతర జంతువుల కొవ్వు కలిపారనేది ప్రభుత్వం చేస్తున్న ఆరోపణ. కంపెనీలు ఉద్దేశపూర్వకంగానే కల్తీ చేశాయని వాటిపై క్రిమినల్ కేసులు కూడా పెడతామని చెప్పారు. ఈ క్రమంలోనే తమిళనాడుకి చెందిన ఏ ఆర్ ఇండస్ట్రీస్ పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ, అసలు ఆవు నెయ్యి కల్తీ అనేది ఇప్పుడు కొత్తగా జరుగుతున్న ప్రక్రియ కాదు. దీనికి ప్రధాన కారణం ఆవులకు వినియోగించే ఆహారమే కల్తీ అవుతోంది. ఇది ప్రధానమైన విషయం. మిగిలిపోయిన బిర్యానిలు, కుళ్ళిపోయిన మాంసం, అదేవిధంగా జంతువుల కళేబరాలు, మాంసం షాపుల్లో మిగిలిపోయిన సరుకు వంటి వాటిని కలిపి ఆహారంగా పెడుతుండటం ప్రధాన సమస్య. ఈ విషయం గడిచిన కొన్ని సంవత్సరాలుగా వార్తల్లోకి వస్తూనే ఉంది. ఇదే చివరి మ్యాచ్ పశువులకు వేసే ఆహారంలో జంతువులు కళేబరాలు, మాంసకృతులు ఉంటున్నాయని, అలాగే మిగిలిపోయిన బిర్యాని, కుళ్ళి పోయిన ఆహార పదార్థాలు వాటికి పెడుతున్నారనేది అందరికీ తెలిసిన విషయం. వీటిని తిన్న ఆవులు లేదా పశువులు సహజంగానే అనారోగ్యానికి గురికావడం లేదా వాటి ఉత్పత్తుల్లో అవి మిళితం కావడం అనేది జరుగుతుంది. ఇదే ప్రధాన సమస్యగా మారిందనేది జాతీయ మీడియాలో వస్తున్న కథనాలను బట్టి స్పష్టమవుతుంది. నిజానికి పశువులకు పెట్టే ఆహారం ఏదైనా కూడా జంతు సంబంధానికి దూరంగా ఉండాలి. కానీ, చికెన్ షాపులు, మటన్ షాపుల నుంచి వచ్చే వాటితో మిళితమైన కుడితిని వినియోగిస్తుండడంతో ఈ ప్రభావం కనిపిస్తోందన్నది జాతీయ మీడియాలో జరుగుతున్న చర్చ. ఈ సమస్య ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే కాదు హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా ఎక్కువగానే ఉంది. మిగిలిపోయిన వ్యర్థాలను తక్కువ ధరకు విక్రయించి తద్వారా ఎంతో కొంత సొమ్మును చేసుకోవాలనే ఆలోచన వ్యాపారస్తులకు ఉండడంతో ఈ పరిణామం సంభవిస్తుంది. గడ్డి అందుబాటు ధరలో లేకపోవడం రైతులకు ఇబ్బందిగా మారింది. దీంతో తక్కువ ధరకు ఏది దొరికితే దాన్ని తీసుకొచ్చి ఆవులకు ఆహారంగా వేస్తుండటం సహజంగా మారిపోయింది. ఈ కారణంగానే ఆవు నెయ్యి కల్తీ అవుతుందన్నది ఇప్పుడు జరుగుతున్న చర్చ. అలాగని ఇది పూర్తి వాస్తవమా కాదా లేకపోతే ఇలాగే జరుగుతుందా అనేది చెప్పడం కష్టమే. అయినా జరుగుతున్న పరిణామాలు, వస్తున్న వార్తలను బట్టి మాత్రం దీనికి కూడా అవకాశం ఉందనేది విశ్లేషకులు మాట. మరి తిరుమల లడ్డు విషయంలో ఏం జరిగింది అనేది చూడాలి.

## ఎన్నికల వేళ 13 మంది నేతలపై కాంగ్రెస్ బహిష్కరణ వేటు

చండీగఢ్–నవభూమి: హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కొరడా ఝులిపించింది. 13 మంది నాయకులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఆరేళ్ల పాటు పార్టీ నుంచి వారిని బహిష్కరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థులకు పోటీగా ఈ 13 మంది నేతలు ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగడంతో కాంగ్రెస్ ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది.పార్టీ బహిష్కరణ వేటు పడిన ప్రముఖ నేతల్లో గల్బా ఎస్‌సీ నియోజకవర్గానికి చెందిన నరేష్ ధాండే, జింద్ నుంచి ప్రదీప్ దిల్, పుంద్రి నుంచి సజ్జన్ సింగ్, పానిపట్ రూరల్ నుంచి విజయ్ జైన్ తదితరులు ఉన్నారు. తిరుగుబాటు నేతలను పార్టీ నుంచి బహిష్కరిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు ఉదయ్ భాను ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల్లో ఐక్యత, క్రమశిక్షణకు పార్టీ కట్టుబడి ఉందనే సంకేతాలిచ్చారు.తొలుత టికెట్ల కేటాయింపుల విషయంలో పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో పార్టీ అధిష్టానం వారికి నచ్చచెప్పింది. అయినప్పటికీ కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో అది 13 మంది పార్టీ నేతల బహిష్కరణకు దారితీసింది.

## ప్రేమ ఇంత గుడ్డిదా.. వృద్ధుడిని యువతి పెళ్లి చేసుకోవడంపై నెటిజన్ల ఇంట్రస్టింగ్ కామెంట్స్



ప్రేమ గుడ్డిది అని అంటుంటారు. దానికి కులం, మతంతో సంబంధం ఉండదని చెబుతుంటారు. పేద, ధనిక అనే భేదాభిప్రాయాలూ కనిపించవు. ఏ వయసులో ఎలా పుడుతుందో కూడా తెలియదు. కొన్ని కొన్ని సందర్భాల్లో కొన్ని జంటలను చూస్తుంటే కూడా సోషల్ మీడియాలో వెరైటీగా మీమ్స్ వచ్చిపడుతుంటాయి. అందంగా ఉన్న అమ్మాయి, అంతంత మాత్రంగానే కలర్ ఉన్న అబ్బాయిని ప్రేమిస్తుండడం.. పెళ్లి చేసుకోవడం చూసి ఇలాంటి కామెంట్స్ వస్తుంటాయి. అందుకే ప్రేమకు కలర్‌తో కూడా సంబంధం లేదనేది వాస్తవం. అయితే.. ప్రేమ గుడ్డిదే అయినప్పటికీ మరీ ఇంత దారుణమా అని ఈ సంఘటనను చూసి నోరు వెళ్లబెట్టాల్సిందే. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియో ప్రస్తుతం సంచలనంగా మారింది. ఓ వృద్ధుడి పట్ల అమ్మాయి ఆకర్షితురాలైంది. 20 ఏళ్ళ అమ్మాయి 70 ఏళ్ళ వృద్ధుడిని పెళ్లిచేసుకోవడం ఆ వీడియోలో కనిపించింది. ఆ వివాహ వేడుకలో ఇరువురి కుటుంబసభ్యులు సైతం ఉన్నారు. అమ్మాయి పెళ్లి కూతురు దుస్తుల్లో కనిపించగా.. పెళ్లి కొడుకైన వృద్ధుడు తెల్లటి కుర్తా పైజామా ధరించి ఉన్నాడు. ఇద్దరూ కూడా సంతోషంలో మునుగుతూ ఆ పెళ్లి చేసుకోవడం కనిపించింది. ఇద్దరు కూడా ఒకరిమెడలో ఒకరు దండలు వేసుకోగా.. కుటుంబసభ్యులు పూల వర్షంతో ముంచెత్తారు వారిద్దరిని. ఇక సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూసి నెటిజన్లు ఒక్కొక్కరు ఒక్కో విధంగాక కామెంట్స్ పెడుతున్నారు. 'ప్రేమ గుడ్డిదే.. కానీ మరీ ఇంత గుడ్డిదని అనుకోలేదు' అని కొందరు అంటుండగా.. మరికొందరేమో అబ్బాయి దగ్గర ఉన్న డబ్బును చూసి అమ్మాయి తరఫు వాళు 'డబ్బుకు ఆశపడి ఇలా చేసి ఉండవచ్చు' అని రాసుకొస్తున్నారు. ఫైనల్‌గా వారిద్దరి సంసారం జీవితం సుఖసంతోషాలతో సాగాలని మరికొందరు బ్లెస్సింగ్స్ ఇవ్వడం కనిపించింది.

## వెంటాడుతున్న ముడా స్కామ్.. సీఎంపై కేసు నమోదు

బెంగళూరు: మైసూర్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై లోకాయుక్త పోలీసులు శుక్రవారంనాడు కేసు నమోదు చేసింది. సిద్ధరామయ్యతో పాటు ఆయన భార్య బీఎం పార్వతి, తదితరులను నిందితుల జాబితాలో చేర్చారు. లోకాయుక్త ఆధ్వర్యంలో దర్యాప్తునకు ప్రత్యేక న్యాయస్థానం రెండ్రోజుల క్రితం అనుమతించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. దర్యాప్తు నివేదికను డిసెంబర్ 24వ తేదీలోగా తమకు సమర్పించాలని కూడా ప్రత్యేక న్యాయస్థానం లోకాయుక్త పోలీసులను ఆదేశించింది.

ముఖ్యమంత్రి భార్య పార్వతికి రూ.56 కోట్లు విలువజేసే 14 స్థలాలను మైసూర్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ కేటాయించిందని, ఇందువల్ల సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్ధి పొందిందని సామాజిక కార్యకర్త టి.జె.అబ్రహం కొద్దికాలం క్రితం గవర్నర్ తావర్ చంద్ గెహ్లాట్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించడంతో ఆయన ఆదేశాలను కర్ణాటక హైకోర్టులో సిద్ధరామయ్య సవాలు చేశారు. అయితే గవర్నర్ ఆదేశాలను హైకోర్టు సమర్ధించింది. సమగ్ర దర్యాప్తులో భాగంగా సీఎంను విచారణకు గవర్నర్ ఆదేశించడం చట్టబద్ధమేనని పేర్కొంది.

## 12 రోజుల తర్వాత జనాల సమక్షంలో మళ్లీ తోడేలు దాడి.. ఇద్దరికి గాయాలు



**న్యూఢిల్లీ– నవభూమి:** ఉత్తర్ ప్రదేశ్‌లోని బహ్రైచ్‌లో 12 రోజుల తర్వాత గురువారం రాత్రి మళ్లీ నరమాంస భక్షక తోడేలు ఎటాక్( చేసింది. హర్ది పోలీస్ స్టేషన్‌లోని రెండు వేర్వేరు ప్రదేశాలలో తోడేలు దాడి చేయగా, ఓ అమాయక చిన్నారితో సహా ఇద్దరు గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు క్షతగాత్రులను మెడికల్ కాలేజీకి రిఫర్ చేశారు. ఈ సంఘటనల నేపథ్యంలో అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సమాచారం సేకరిస్తున్నారు.

హర్ది పోలీస్ స్టేషన్‌లోని లోధన్‌పూర్వాలో తీరత్ ఐదేళ్ల కుమార్తె మమత తన అక్క పూలాతో కలిసి రాత్రి షెడ్డు కింద పడుకుంది. తండ్రి తీరత్ కొంచెం దూరంలో పడుకుని ఉన్నాడు. ఆ క్రమంలో అర్థరాత్రి రెండు గంటల ప్రాంతంలో తోడేలు నిశ్శబ్దంగా వచ్చి మమతను తన దవడకు పట్టుకుని పారిపోయిందని స్థానికులు అన్నారు. బాలిక కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు భయాందోళన చెంది తోడేలును వెంబడించారు. ఆ క్రమంలో తోడేలు బాలికను వారి ఇంటికి 50 మీటర్ల దూరంలో వదిలి వెళ్లిందని గాయపడిన మమత మామ రతన్ తెలిపారు.

4 కిలోమీటర్ల దూరంలో

ఓ గంట తర్వాత నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఘుమాని గ్రామంపై కూడా తోడేలు దాడి చేసింది. ఇక్కడ తల్లితో కలిసి మామ ఇంటికి వచ్చిన రాంవాపూర్‌కు చెందిన రమేష్ ఆరు నెలల కుమారుడిపై దాడి చేసి గాయపరిచింది. వెంటనే గమనించి అప్రమత్తమైన కుటుంబ సభ్యులు చిన్నారిని చికిత్స నిమిత్తం సీహెచ్‌సీకి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు క్షతగాత్రులను వైద్య కళాశాలకు తరలించారు. అంతకుముందు సెప్టెంబరు 16న సీసయ్యా చురమణిలో నివాసముంటున్న రామ్‌కిషన్‌కు చెందిన మేకపై తోడేలు దాడి చేసి స్థానికుల సమక్షంలోనే తీసుకెళ్లిందని వెల్లడించారు.

**12 రోజుల తర్వాత దాడి**


గత 12 రోజులుగా మనుషులపై తోడేళ్ల దాడులు జరగలేదు. దీంతో గ్రామస్తులకు కొంత ఊరట లభించింది. కానీ తాజా దాడులతో గ్రామస్తులు మరోసారి భయాందోళనకు గురవుతున్నారు. ఈ అంశంపై జంతువుల దాడిగా కనిపిస్తోందని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆశిష్ వర్మ తెలిపారు. ఘటనా స్థలంలో కనిపించిన గోరు గుర్తులు తోడేళ్లవి కావని డీఎఫ్‌వో అజిత్ ప్రతాప్ సింగ్ అన్నారు. నక్క లేదా కుక్క దాడి చేసి ఉంటుందని చెబుతున్నారు. ఈ అంశంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇక తోడేళ్ల దాడిలో ఇప్పటివరకు 10 మంది మరణించగా, 41 మంది గాయపడ్డారు.

## ఒక ట్వీట్‌తో భారత్ గొప్పతనాన్ని చెప్పిన రైల్వే మంత్రి..

**న్యూఢిల్లీ– నవభూమి:** కంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ భారత్ గొప్పతనాన్ని తెలియజేస్తూ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హెలికాప్టర్ షాట్– చీనాబ్ బ్రిడ్జ్ అంటూ ఆయన పోస్టు చేసిన వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. కాశ్మీర్ లోయను ప్రపంచంతో కలుపుతున్న చీనాబ్ రైల్వే వంతెన యొక్క ఉత్కంఠభరితమైన దృశ్యాన్ని చూపించే వీడియోను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. చీనాబ్ రైలు వంతెనను భారతీయ రైల్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ వంపు వంతెన జమ్మూ కశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసి జిల్లా బక్కల్, కౌరీ మధ్య ఉంది. సింగిల్ ట్రాక్ రైలు మార్గంగా దీనిని భారతీయ రైల్వే నిర్మించింది. ఈ వంతెన నదికి ఎగువన 1178 అడుగుల ఎత్తులో చీనాబ్ నదిపై ఉంది. ఇది ప్రపంచంలోనే ఎత్తైన రైలు వంతెనగా గుర్తింపు పొందింది. వంపు వంతెన నిర్మాణంలో భాగంగా 2017 నవంబర్:లో బేస్ సపోర్ట్ పూర్తైనట్లు భారతీయ రైల్వే ప్రకటించింది. 2021 ఏప్రియల్‌లో చీనాబ్ రైలు వంతెన ఆర్చ్ పనులు పూర్తికాగా.. 2022 ఆగష్టులో మొత్తం వంతెన నిర్మాణం పూర్తైంది. చీనాబ్ బ్రిడ్జ్ ఉదంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టులో భాగంగా ఉంది. ఈ ప్రాజెక్టును ఈ ఏడాది ఫిబ్రవరి 20న ప్రధాని నరేంద్రమోదీ అధికారికంగా ప్రారంభించారు. బనిహాల్–సంగల్దన్ సెక్షన్ల మధ్య మొత్తం 48.1 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు.

## మంకీపాక్స్ డేంజర్‌బెల్స్..

# మరో కేసు నమోదు




**మలప్పురం: నవభూమి:** భారత్‌లో మంకీపాక్స్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. కేరళలో శుక్రవారం మరో కేసు వెలుగు చూసింది. దీంతో భారత్‌లో మొత్తం కేసుల సంఖ్య మూడుకు చేరింది. కేరళ రాష్ట్ర ఆరోగ్యశాఖ వివరాల ప్రకారం.. ఎర్నాకుళం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మంకీపాక్స్ లక్షణాలతో ఆస్పత్రిలో చేరాడు. బాధితుడి నమూనాలను వైద్య పరీక్షల కోసం పంపించగా.. పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు చెప్పారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందన్నారు. నిపుణుల పర్యవేక్షణలో బాధితుడికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. భారత్‌లో సెప్టెంబర్ 9న తొలి మంకీపాక్స్ కేసు నమోదైంది.

విదేశాల నుంచి వచ్చిన ఓ యువకుడి నమూనాలు పరీక్షించగా.. పశ్చిమ ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్–2 రకంగా నిర్ధారించారు. అనంతరం యూఏఈ నుంచి కేరళకు వచ్చిన 38 ఏళ్ల వ్యక్తికి సెప్టెంబర్ 18న మంకీపాక్స్ నిర్ధారణ అయింది. కేసులు పెరుగుతున్న దృష్ట్యా కేంద్ర వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. విదేశాల నుంచి వచ్చే వారిలో ఎవరికైనా మంకీపాక్స్ లక్షణాలు కనబడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరింది. ఇప్పటి వరకు 122 దేశాల్లో 99 వేలకుపైగా మంకీ పాక్స్ కేసులు నమోదయ్యాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ (%ఔనూ%) ప్రకటించింది. ఆఫ్రికా దేశాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉండటంతో అక్కడ ఆరోగ్య అత్యవసర స్థితి ప్రకటించారు.

మంకీపాక్స్ లక్షణాలు ఏంటి?

మంకీపాక్స్ ఇన్‌ఫెక్షన్ సాధారణంగా 2–4 వారాల పాటు ఉంటుందని, సపోర్టివ్ మేనేజ్‌మెంట్‌తో రోగులు కోలుకుంటున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమావేశంలో వెల్లడైంది. అలైంగిక సంపర్కం, గాయపడిన వ్యక్తితో ప్రత్యక్ష సంబంధం లేదా సోకిన వ్యక్తి దుస్తులు లేదా బెడ్‌షీట్‌లను ఉపయోగించడం ఈ వ్యాధి సోకే అవకాశం ఉంటుంది.

వాపు శోషరస కణుపులు
జ్వరం
చలిగా అనిపించడం
కండరాల నొప్పి
తలనొప్పి
అలసట

చికిత్స ఎలా ?

చాలా సందర్భాలలో దానంతటదే తగ్గుతుంది. కానీ కొందరిలో ఇది తీవ్రంగా ఉంటుంది. ఇప్పటి వరకు ఈ వ్యాధికి వ్యాక్సిన్ లేదా సూచించిన మందులు లేవు. రోగికి అతని లక్షణాల ఆధారంగా మాత్రమే చికిత్స చేస్తారు. వైద్యులు యాంటీవైరల్ మందులు ఇవ్వడం ద్వారా వ్యాధిని నియంత్రిస్తారు.



## మిస్టర్ సెలబ్రిటీకి సపోర్ట్ ఇవ్వండి అంటోన్న పాపులర్ రైటర్

పాపులర్ రైటర్ పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు సుదర్శన్ హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడని తెలిసిందే. రవికిశోర్ దర్శకత్వం వహిస్తున్న సినిమాతో 'మిస్టర్ సెలబ్రిటీ' గా రాబోతున్నాడు. ఈ మూవీ రిలీజ్ డేట్ పోస్టర్‌ను పరుచూరి బ్రదర్స్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా పరుచూరి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో మమ్మల్ని రైటర్లు, యాక్టర్లు, దర్శకులుగా ఎంతో ఆదరించారు. మా మనవడు మిస్టర్ సెలబ్రిటీ అక్టోబర్ 4న విడుదల కానుంది. సినిమా విజయవంతం అయ్యేలా మీ ఆశీస్సులు అందించాలని కోరారు. డైరెక్టర్ అద్భుతంగా వర్క్ చేశాడు.. మీ సపోర్ట్‌తో సుదర్శన్ నటుడిగా సుదీర్ఘ కాలం ఇండస్ట్రీ కొనసాగుతాడని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడిగా రవి కిశోర్‌కు ఇది తొలి సినిమా.. సినిమా మీ అందరి అటెన్షన్‌ను తిప్పుకుంటుందని మరో సీనియర్ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ అన్నారు. ఈ చిత్రంలో వరలక్ష్మీశరత్‌కుమార్, శ్రీదీక్ష, నాజర్, రఘుబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆర్పీ సినిమాస్ బ్యానర్‌పై ఎస్.పాండురంగారావు, చిన్న రెడ్డయ్య నిర్మిస్తున్న ఈ మూవీకి వినోద్ యజమాన్య సంగీతం అందిస్తున్నాడు. పరుచూరి బ్రదర్స్ కాంబినేషన్‌కు ఇండస్ట్రీలో ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనసవరం లేదు. ఎన్నో విజయవంతమైన సినిమాలకు కథనందించడమే కాదు.. నటులుగా కూడా అలరించారు పరుచూరి బ్రదర్స్.





బిపాషా బసు

## బిపాషా బసు బాయ్ ఫ్రెండ్ కోసం శాఖాహారిగా మారిందట..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు నటించిన టక్కరి దొంగ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. అంద చందాలతో విపరీతంగా ప్రేక్షకులను ఆకట్టుకున్న బీ పాష ఆ తర్వాత ఢిల్లీ సుందరి బిపాషా బసు . ఆ తర్వాత హిందీ సినిమాలకే పరిమితమైపోయింది. చివరగా వెల్ కమ్ టు న్యూయార్క్ సినిమాలో నటించిన ఈ భామ ఆ తర్వాత సిల్వర్ స్క్రీన్‌పై కనిపించలేదు. చాలా రోజులుగా ఈ భామ నెట్టింట ప్రత్యక్షమైంది. ఓ ఆసక్తికర విషయాన్ని అందరితో షేర్ చేసుకుంది.

తన బాయ్‌ఫ్రెండ్ కోసం పూర్తిగా శాఖాహారిగా మారిన విషయాన్ని చెప్పింది బిపాషా బసు. దీని గురించి మాట్లాడుతూ.. నేను స్కూల్ నుంచి తిరిగొచ్చిన తర్వాత ప్రేమలో పడ్డానని అమ్మతో చెప్పా. ఎదురుగా నిలబడి ఉన్న అమ్మ ఇది విని ఒక్కసారి స్పృహ తప్పి బెడ్ మీద పడిపోయింది.


నువ్వేం చెప్పవా.. నాకు రెండు సల్వార్ కుర్తాస్ కావాలని అడిగా. అంతకంటే ముందు నేను షార్ట్స్ (పొట్టి డ్రెస్) వేసుకున్నా. అతడు (బాయ్‌ఫ్రెండ్) మార్వాడి కుటుంబానికి చెందిన వ్యక్తి. అతని ఫ్యామిలీ ఇవాళ్టి నుంచి నేను సల్వార్ కుర్తా వేసుకోవాలని అడిగారు.. నేటి నుంచి నేనిక శాఖాహారిని.. కానీ అంతకంటే ముందుకు నేను హార్డ్ కోర్ నాన్ వెజీరియన్‌ను అంటూ చెప్పుకొచ్చింది బిపాషా బసు. ఈ కామెంట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ 2020లో క్రైం థ్రిల్లర్ Dangerousతో ఓటీటీలోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్టులేమి ప్రకటించలేదు. మరి రానున్న రోజుల్లో బిపాషా బసు నుంచి ఏదైనా మూవీ అప్‌డేట్ వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్.

## విక్రాంత్ మాస్సే 12th ఫెయిల్‌కి అరుదైన గౌరవం..

# సుప్రీంకోర్టులో చిత్ర ప్రదర్శన

బాలీవుడ్ యంగ్ హీరో విక్రాంత్ మాస్సే నటించిన 12th ఫెయిల్ చిత్రానికి అరుదైన గౌరవం దక్కింది. కేసుల విచారణకు వేదికగా ఉన్న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు లో ఈ చిత్రాన్ని తాజాగా ప్రదర్శించారు. సీజేఐతోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు, రిజిస్ట్రీ అధికారుల కోసం ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు అడ్మినిస్ట్రేషన్ భవనంలోని సి-బ్లాక్‌లో గల ఆడిటోరియంలో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సీజేఐ డీవై చంద్రచూడ్ సహా 600 మంది న్యాయవాదులు, ఇతర అధికారులు ఈ చిత్రాన్ని వీక్షించారు.

ఐపీఎస్ ఆఫీసర్ మనోజ్ కుమార్ శర్మ, ఐఆర్ఎస్ ఆఫీసర్ శ్రద్ధా జోష్ జీవిత కథ ఆధారంగా ఫిల్మ్‌ను తెరకెక్కించారు. విదు వినోద్ చోప్రా తీసిన 12th ఫెయిల్ సినిమా గతేడాది అక్టోబర్ 27వ తేదీన రిలీజైంది. హిందీ, తమిళ్, తెలుగు, కన్నడ భాషల్లో ఆ సినిమాను విడుదల చేశారు. చిన్న సినిమాగా విడుదలైన 12th ఫెయిల్ చిత్రం పెద్ద సినిమాలకు పోటీనిస్తూ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. మనోజ్ పాత్రలో విక్రాంత్ మాసే నటించారు.




మేధా శంకర్ హీరోయిన్ పాత్రను పోషించారు. అనురాగ్ పాఠక్ రాసిన నవల ఆధారంగా 12th ఫెయిల్ సినిమాను తీశారు.


విక్రాంత్ మాస్సే ఈ సినిమాలో మనోజ్ అనే IPS ఆస్పిరంట్‌గా కనిపించాడు. చంబల్‌లోని ఒక చిన్న గ్రామం నుంచి ఢిల్లీలోని ముఖర్జీ నగర్‌కు %UPSC% ప్రిపరేషన్ కోసం వచ్చిన విక్రాంత్ అక్కడ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు అనేది కథాంశం. ఇక UPSC%కోసం ప్రయత్నించే లక్షలాది విద్యార్థుల నిజమైన కథల నుంచి ఈ చిత్రం రూపొందింది.

# బుట్ట బొమ్మ మరీ ఇంత సైలెంట్ గానా..?

రెండేళ్ల క్రితం తెలుగులో స్టార్ సినిమా అంటే చాలు ఫస్ట్ పూజా హెగ్డే దగ్గరకు వెళ్లాకే ఆ నెక్స్ట్ వేరే హీరోయిన్ దగ్గరకు వెళ్లే పరిస్థితి కనిపించింది. ఐతే ఆ ఇయర్ చేసిన సినిమాలన్నీ నిరాశపరచడంతో పూజాని లైట్ తీసుకున్నారు మన మేకర్స్. మహేష్ గుంటూరు కారంలో కొంత పార్ట్ షూట్ లో పాల్గొన్నా కొన్ని కారణాల వల్ల ఆ సినిమా నుంచి తప్పుకుంది అమ్మడు. అప్పటి నుంచి పూజా హెగ్డే ఖాతాలో ఒక్క తెలుగు సినిమా పడలేదు. తనకు స్టార్ డం ఇచ్చిన టాలీవుడ్ మీద అమ్మడు ప్రేమ చూపిస్తున్నా ఇక్కడ మాత్రం ఆమెను అసలు ఎవరు పట్టించుకోవట్లేదు. అందుకే తనకు అవకాశం ఇస్తున్న బాలీవుడ్, కోలీవుడ్ సినిమాలనే చేస్తూ వస్తుంది అమ్మడు. ప్రస్తుతం తమిళ్ లో సూర్య హీరోగా చేస్తున్న సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. సూర్య 44వ సినిమాగా వస్తున్న ఈ సినిమాను కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాలో సూర్య గ్యాంగ్ స్టర్ గా కనిపించనున్నారు. కార్తీ వింటేజ్ లుక్ తో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచింది. ఐతే ఈమధ్యనే షూటింగ్ మొదలు పెట్టిన ఈ సినిమాలో తన పోర్షన్ కంప్లీట్ చేసిందట పూజా హెగ్డే. ఇంత సైలెంట్ గా షూటింగ్ అయిపోవడం ఏంటని ఆడియన్స్ ఆశ్చర్యపడుతున్నారు. పూజా హెగ్డే పోర్షన్ అంతా పూర్తి చేసి ఆమెకు చిత్ర యూనిట్ గుడ్ బై చెప్పేశారట. సూర్య 44 తో పాటు హిందీలో ఒక సినిమా చేస్తున్న పూజా హెగ్డే ప్రస్తుతం ఆ సినిమా షూటింగ్ లో పాల్గొంటుంది. విజయ్ తో బీస్ట్ సినిమా చేసిన పూజా హెగ్డే ఆ తర్వాత మరో ఛాన్స్ అందుకోలేదు. మళ్లీ సూర్య 44 లో అవకాశం దక్కించుకుంది. సూర్య 44 సినిమా ఒక మంచి కమర్షియల్ ఎంటర్టైనర్ గా వస్తుందని తెలుస్తుంది. తప్పకుండా ఈ సినిమా సూర్య ఫ్యాన్స్ తో పాటు కామన్ ఆడియన్స్ కు నచ్చేస్తుందని అంటున్నారు. కోలీవుడ్ లో తీస్తున్న సరే సూర్య 44 సినిమాను తెలుగులో కూడా రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు. కుదిరితే ఈ సినిమాను పాన్ ఇండియా రిలీజ్ కూడా చేయాలని మేకర్స్ ట్రై చేస్తున్నారు. సో బాలీవుడ్ లో పూజా క్రేజ్ సూర్య 44 సినిమాకు కలిసి వస్తుందని చెప్పొచ్చు.



## వీడ్కోలు వేళ బంపరాఫర్.. గంభీర్ వారసుడిగా విండీస్ దిగ్గజం




**న్యూఢిల్లీ-నవభూమి:** టీ20లకు వీడ్కోలు పలికిన విండీస్ దిగ్గజం డ్వేన్ బ్రావో కు బంపరాఫర్ వచ్చింది. రిటైర్మెంట్ రోజే అతడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ జట్టుకు మెంటర్‌గా ఎంపికయ్యాడు. అది కూడా ఈ ఏడాది గౌతం గంభీర్ ఆధ్వర్యంలో కప్ కొట్టిన కోల్‌కతా నైట్ రైడర్స్ )కు. ఈ విషయాన్ని శుక్రవారం కోల్‌కతా యాజమాన్యం అధికారికంగా వెల్లడించింది. బ్రావో కూడా కోల్‌కతా మెంటర్‌గా పనిచేసేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నానని అన్నాడు. 'నేను గత 10 ఏండ్లుగా కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రిన్‌బగో నైట్ రైడర్స్‌కు ఆడాను. వివిధ లీగ్స్‌లో నైట్ రైడర్స్ జట్టు తరఫున కొన్నిసార్లు, ఆ జట్టుకు ప్రత్యర్థిగా కొన్ని పర్యాయాలు ఆడాను. కోల్‌కతా ఫ్రాంచైజీ పనితీరు అంటే నాకు చాలా గౌరవం. క్రికెట్ అంటే వాళ్లకున్న అమితమైన ఇష్టం, నిర్వహణ విధానం, కుటుంబం లాంటి వాతావరణం ఇవన్నీ చాలా బాగుంటాయి.

## బంగ్లాదేశ్ సూపర్ ఫ్యాన్‌పై దాడి.. దవాఖానకు తరలింపు



**న్యూఢిల్లీ-నవభూమి:** క్రికెట్ అనే కాదు ప్రతి ఆటలో ఓ జట్టుకు 'సూపర్ ఫ్యాన్స్' ఉంటారు. తమ టీమ్ ఎక్కడ ఆడినా సరే సదరు అభిమానులు స్టాండ్స్‌లో ప్రత్యక్షమై నానా హంగామా చేస్తారు. తమ దేశపు జెండా రంగులు లేదా భిన్నమైన వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. అయితే.. కొన్నిసార్లు వాళ్లకు ఇతర అభిమానుల నుంచి ప్రమాదం పొంచి ఉంటుంది. తాజాగా అలాంటి సంఘటనే జరిగింది. బంగ్లాదేశ్ జట్టు సూపర్ ఫ్యాన్.. అదేనండీ 'టైగర్ రాబీ' అనూహ్యంగా దవాఖాన పాలయ్యాడు.

కాన్పూర్‌లో భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య రెండో టెస్టు జరిగింది. దాంతో, టైగర్ రాబీ.. ఎప్పటిలానే పులి వేషధారణను తలపించేలా డ్రెస్ వేసుకొని.. ముఖానికి పసుపు రంగు. అక్కడక్కడా నలుపు రంగును చారలుగా రుద్దుకొని స్టేడియంలోకి వచ్చాడు. అయితే.. ఏమైందో తెలియదు తొలిరోజు స్టాండ్స్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఉత్సాహపరుస్తున్న టైగర్ రాబీని కొందరు ప్రేక్షకులు దారుణంగా కొట్టారు.

## కాన్పూర్ టెస్టుకు వర్షం బ్రేక్.. బంగ్లాదేశ్ 107/3



**చెన్నై-నవభూమి:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న కాన్పూర్ టెస్టులో మొదటి రోజు కేవలం 35 ఓవర్లు మాత్రమే బౌల్ చేశారు. వర్షం పడటం వల్ల ఆట నిలిచిపోయింది. తొలుత టాస్ గెలిచిన ఇండియా బౌలింగ్ ఎంచుకున్నది. మొదటి రోజు 35 ఓవర్లలో బంగ్లాదేశ్ మూడు వికెట్ల నష్టానికి 107 రన్స్ చేసింది. మోమినుల్ హక్ 40, ముష్ఫికిర్ రహీమ్ 6 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు. భారత బౌలర్ ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీసుకున్నాడు. ఇవాళ పిచ్ చిత్తడిగా ఉండడంతో.. తొలి సెషన్ ఆలస్యంగా ప్రారంభమైంది. అయితే లంచ్ తర్వాత కూడా మరోసారి వర్షం వల్ల ఆటకు బ్రేక్ అయ్యింది. ఇక మధ్యాహ్నం తర్వాత ఆటకు వాతావరణం అనుకూలించకపోవడంతో.. తొలి రోజు ఆటను నిలిపివేశారు. బంగ్లా బ్యాటర్లలో ఇస్లామ్ 24, శాంతో 31 రన్స్ చేశారు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**